శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త



## సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఆనం

### రూ.29 లక్షలు అందజేత



**నెల్లూరు, నవంబర్ 29, ప్రభాతవార్త-వైద్యం** ఆత్మకూరు నియోజకవ ర్గంలోని 16 మంది లబ్ది దారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను రాష్ట్ర దేవాదాయ ధర్మా దాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అందజేశారు. శుక్రవారం నగరంలోని సంతపేటలో ఉన్న రామనారాయణరెడ్డి క్యాంపు కార్యాలయంలో ఆత్మకూరు నియోజకవర్గానికి చెందిన 16 మందికి బాధిత లబ్దిదారుల కుటుంబాలకు అందజేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ కుటుంబానికి ఆసరాగా, ఇంటి పెద్దగా సీఎ రిలీఫ్ ఫండ్ ద్వారా సాయం చేస్తున్న గొప్ప మానవతా వాది మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నాడు. బాధిత కుటుంబాల తరపున సీఎంకు ఆనం ధన్యవాదాలు తెలియజేశాడు. వివిధ రకాల వ్యాధులకు వైద్యం చేయించుకుని ఆర్ధికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎంరీలాఫ్ ఫండ్ ద్వారా ఉదారంగా ఆర్ధిక సాయం అందించి అండగా నిలుస్తున్నామన్నాడు. కూటమి ప్రభుత్వంలో ఏ ఒక్కరూ కూడా ఇబ్బందులు పడుకూడదనే ఉద్దేశంతోనే ప్రజా సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని మంత్రి ఆనం పేర్కొన్నాడు.

## పేదలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్ ఎమ్మెల్యే ఇంటూరి



**కందుకూరు, నవంబర్ 29, ప్రభాతవార్త** కందుకూరు నియోజకవర్గం ఎమ్మెల్యే కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా సీఎంఆర్ఎఫ్ చెక్కులను, లెటర్ ఆఫ్ క్రెడిట్‌లను లబ్దిదారులకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు పంపిణీ చేశారు. సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం లాంటిదని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం కొండంత భరోసానిస్తోందన్నారు. పేదల ఆరోగ్య సమస్యలను పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజల వెన్నంటి ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం గురించి ఆలోచించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కలకాలం ముఖ్యమంత్రిగా ఉండాలని ఆయనకు ప్రజల ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలన్నారు. కందుకూరు నియోజకవర్గం ప్రజల తరపున ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. కందుకూరు నియోజకవర్గంలో త్వరలో మరిన్ని ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేయటం జరిగిందని ఎమ్మెల్యే చెప్పారు. మొత్తం రూ.1008435విలువ కలిగిన చెక్కులను ఆయా లబ్దిదారులకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా లబ్దిదారులు చెక్కులను మంజూరు చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు పొడపాటి మహేష్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## వ్యవసాయాధికారులతో ఎమ్మెల్యే ఇంటూరి భేటీ



**కందుకూరు, నవంబర్ 29, ప్రభాతవార్త** కందుకూరు నియోజక వర్గంలోని 5 మండలాల వ్యవసా యాధికారులతో శుక్రవారం ఎమ్మె ల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే ఇం టూరి నాగేశ్వరరావు సమీక్ష సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే అధికారులతో రైతులకు ఎరువులు సకాలంలో అందించాల ని, వ్యాపారస్తులు ఎరువులను ఎమ్మార్పీ ధరకు మాత్రమే విక్రయించాలని, ఎక్కువ ధరలకు విక్రయించకుండా కఠినంగా వ్యవహరించాలని సూచించారు. ఆర్‌బీకే కేంద్రాల్లో రైతులకు సరిపడా ఎరువులు నిల్వ ఉంచాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.

## కుటుంబ సభ్యులకు సభ్యత్వం తీసుకున్న మంత్రి



**నెల్లూరు, నవంబర్ 29, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీలో తనతో పాటు, తన కుటుంబ సభ్యులకు కూడా శాశ్వత సభ్యత్వాన్ని దేవాదాయ, ధర్మాదాయ శాక మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తీసుకున్నా డు. శుక్రవారం నగరంలోని సంతపేటలో ఉన్న మంత్రి ఆనం రమణారెడ్డి క్యాంపు కార్యాలయంలో ఆయన సభ్యత్వ నమోదు చేయించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదుపై పార్టీ నాయకులు, కార్యకర్తలందరూ ప్రత్యేక దృష్టి సారించాలని సూచించాడు. నెల్లూరులోని క్యాంపు కార్యాలయంలో ఆత్మకూరు పట్టణ పరిధిలోని పార్టీ నాయకులతో ప్రత్యేకంగా సమావేశమై సభ్యత్వ నమోదుపై దిశానిర్దేశం చేశాడు. రామనారాయణరెడ్డి లక్ష రూపాయలు చెల్లించి తెలుగుదేశం పార్టీ శాశ్వత సభ్యత్వం తీసుకున్నాడు. తన కుమార్తె లీలా కైవల్య, కుమారుడు ఆనం శుభకర్‌రెడ్డి, ఆయన అన్న ఆనం వివేకానంద రెడ్డి కుమారుడు ఆనం రంగమయూర్‌రెడ్డికి పార్టీ శాశ్వత సభ్యత్వాన్ని నమోదు చేయించాడు. రాష్ట్రంలో ఆత్మకూరు నియోజకవర్గాన్ని సభ్యత్వ నమోదులో ప్రథమ స్థానంలో నిలపడమే లక్ష్యంగా అందరూ సభ్యత్వ నమోదును చురుగ్గా చేపట్టాలన్నారు. ప్రతి గ్రామంలో పోలింగ్ బూత్‌ల వారీగా టీడీపీకి పోలైన ఓట్లలో సుమారు 60 శాతానికి పైగా సభ్యత్వం పూర్తి చేయాలని ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన సోమిరెడ్డిచంద్రమోహన్‌రెడ్డి : రూ.19.10 లక్షలు అందజేత



**నెల్లూరు, నవంబర్ 29, ప్రభాతవార్త-వైద్యం** సర్వేపల్లి నియోజకవర్గంలోని 19 మంది లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. శుక్రవారం నగరంలోని వేదాయపాలెంలో ఉన్న సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో సర్వేపల్లి నియోజకవర్గానికి చెందిన 16 మందికి బాధిత లబ్దిదారుల కుటుంబాలకు సోమిరెడ్డి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ కుటుంబానికి ఆసరాగా ఇంటి పెద్దగా సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సాయం చేస్తున్న గొప్ప మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడున్నారు. బాధిత కుటుంబాల తరుపున సీఎం చంద్రబాబుకి కృతజ్ఞతలు తెలిపారు. వివిధ రకాల వ్యాధులకు వైద్యం చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కటుుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఉదారంగా ఆర్థిక సాయం అందించి అండగా నిలుస్తున్నామన్నారు.

## మైకా మైన్ పునరుద్దరించాలని వినతి



**సైదాపురం, నవంబర్ 29, ప్రభాతవార్త** సైదాపురం మండలంలో ఉన్న మైకామైన్ త్వరగా పునరుద్దరించాలని అంబేద్కర్ స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సర్ధార్ షఫీ హారమ్ మంగళగిరిలోని జనసేన ప్రధాన కార్యాలయంలో జనవాణి టీమ్‌కు శుక్రవారం వినతిపత్రాన్ని అందించారు. గూడూరు, సైదాపురం మండలాల్లో మైకామైన్ ఓపెన్ చేయకపోవడం వలన గని కార్మికులు, రోజువారి కూలీలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, త్వరగా మైన్స్ పునరుద్దరించేందుకు చర్యలు తీసుకోవాలని షఫీ హారమ్ వినతిని అందించాడు. అలాగే కలిచేడు గ్రామంలోని కేంద్ర ప్రభుత్వ పాఠశాల, ఆసుపత్రి నిర్వీర్యంగా ఉందని వాటిని కూడా పునరుద్దరించాలని వినతిని అందించాడు.

# డిసెంబర్ 7 న అన్ని పాఠశాలల్లో మెగా పేరెంట్ టీచర్ మీటింగ్

### ఉత్సవ వాతావరణంలో నిర్వహించాలి

### ఆ రోజు పాఠశాలలో సహపంక్తి బోజనాలు ఏర్పాటు చెయాలి

### తల్లిదండ్రులకు పాఠశాలలతో అనుబంధం పెరగాలి జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



**నెల్లూరు అర్బన్, నవంబర్ 29, ప్రభాతవార్త** పిల్లల బంగారు భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు పాఠశాలల వైపు అడుగులు వేసేందుకు డిసెంబర్ 7 న మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌ను ఉత్సవ వాతావరణం లో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయవలసిం దిగా జిల్లా కలెక్టర్ ఒ. ఆనంద్ ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా వచ్చే నెల 7 న పెద్ద ఎత్తున నిర్వ హించే తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశంనకు సంబంధించి జిల్లాలో నిర్వహించే దుకు ఏర్పాట్లు గురించి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కలెక్టర్ ఛాంబర్‌లో శుక్రవారం సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి పాఠశాల నందు డిసెంబర్ 7న తల్లిదండ్రులఉపాధ్యాయుల సమావే శాలు నిర్వహించాలన్నారు. అభ్యాసన వ్యవస్థలో తల్లిదండ్రులఉపాధ్యాయుల సమావేశాలు కూడా ముఖ్యమైన భాగమని, పిల్లలకు గల బలాలు, బలహీనతలపై చర్చించుకోవడానికి, తద్వా రా వారి ఎదుగుదలకు ఎంతగానో సహాయపడుతాయన్నా రు. అంతేకాకుండా పాఠశాలల అవసరాలను తల్లిదండ్రుల దృష్టికోణంలో గుర్తించటానికి అవకాశం ఉంటుందన్నారు. జిల్లాలోని జనాభాలో దాదాపు ఐదవ వంతు మంది హాజరయ్యే ఈ సమావేశాలకు అందుకు తగ్గట్టుగా అన్ని ఏర్పాట్లు చేయవలసిందిగా అధికారులకు సూచించారు. జిల్లాలోని అన్ని స్థాయిల్లోని ప్రజా ప్రతినిధులు వివిధ పాఠశాలలకు హాజరయ్యే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. అన్ని పాఠశాలల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడానికి ఇఓపి ఆర్‌డిలు చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాల లను అందంగా అలంకరించాలన్నారు. ఇందుకు తగిన నిధులను అందజేస్తామన్నారు. ఆయా పాఠ శాలల్లో చదివిన పూర్వ విద్యార్థులను ఆహ్వానించి, వారి ఉపన్యాసాల ద్వారా పిల్లల్లో ప్రేరణ కలిగించే విధంగా చూడాలన్నారు. అలాగే తల్లిదండ్రుల్లోని మహిళలకు ముగ్గుల పోటీలు, పురుషులకు టగ్ ఆఫ్ వార్ పోటీలు నిర్వహించాలన్నారు. సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా తల్లిదండ్రులను ఆహ్వానించడానికి పిల్లలతోనే ఆహ్వాన నోటీసులను తయారు చేయించాలని, ఇందుకు అవసరమైన కార్డులు, కలర్ పెన్సిళ్లు, స్కెచ్ పెన్సు తదితర వస్తువులను విద్యార్థులకు ముందుగానే అందజేయాలన్నారు. పిల్లలతో చేయించే ఈ ఆహ్వాన నోటీసు తయారీను జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో ఒకే రోజున, ఒకే సమయంలో నిర్వహిస్తే బాగుంటుందన్నారు. వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలల పిల్లల తల్లిదం డ్రులను ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఆహ్వానించాలని సంక్షేమ అధికారులకు సూచించారు. దాంతో పాటు ఉపాధ్యాయులు సైతం మెసేజ్, ఫోన్ కాల్ ద్వారా ఆయా తల్లిదండ్రులను ఆహ్వానించాలన్నారు. వివిధ శాఖల అధికారులతో కూడిన కమిటీలను వెంటనే ఏర్పాటు చేసి, ఆయా వివరాలను సంబంధిత వెబ్ సైట్‌లో నమోదు చేయాలన్నారు. ఇందుకోసం ప్రత్యే కంగా కలెక్టరేట్లో సంబంధిత శాఖల సిబ్బందితో ఆరోజు ఉదయం 6 నుండి సాయంత్రం 6 వరకు పనిచేసే విధంగా ప్రత్యేక కంట్రోల్ రూమ్ సైతం ఏర్పాటు చేయాలన్నారు. మంత్రులు, శాసన సభ్యులు హాజరవుతారని కనుక ప్రతి మండల స్థాయి అధికారి, ఇతర అధికారులు పాఠశాల కమిటీలు ఆయా పాఠశాలల్లో జరిగే సమావేశానికి తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. ఆ రోజు పాఠశాలలో సహ పంక్తి భోజనం ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో డి ఆర్ ఓ జె. ఉదయభాస్కర్ రావు, డిఇవో ఆర్. బాలాజీ రావు, సమగ్ర శిక్ష ఎపిసి ఉషారాణి, సోషల్ వెల్ఫేర్ డిడి శ్రీనివాసులు, జడ్పి డిప్యూటీ సిఇఒ మోహన్ రావు, డి యం హెచ్ ఒ డా. పెంచలయ్య, ఐ టి డి ఎ పిఒ పరిమళ, బిసి వెల్ఫేర్ ఇంచార్జి అధికారి ప్రసూన, తదితరులు పాల్గొన్నారు.

# మాతృత్వం ఒక వరం : దత్తత దానికి మరో మార్గం కలెక్టర్ ఓ.ఆనంద్

**నెల్లూరు అర్బన్, నవంబర్ 29,ప్రభాతవార్త** మహిళా శిశు సంక్షేమ శాఖ రూపొందించిన మాతృత్వం ఒక వరం దత్తత దానికి మరో మార్గం పోస్టర్స్ ను జిల్లా కలెక్టర్ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నూతనంగా రూపొందించిన మార్గదర్శకాల ప్రకారం దత్తత పోందటం అతి సులభం అయిందన్నారు. దత్తత ఎలా పొందాలి అనే అంశాలు,కావలసిన ధ్రువ పత్రాల గురించి పోస్టర్ లో విశదంగా వివరించారన్నారు. దత్తతకు సంబంధించిన మరింత సమాచారం కొరకు అంగన్వాడీ కేంద్రాల్లో గాని, ఐసీడీఎస్ అధికారులను గాని,జిల్లా బాలల పరి రక్షణ అధికారులను గాని సంప్రదించాలని కోరారు. దత్తత ప్రక్రియను ఆన్లైన్ వెబ్సైట్ డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. కెరా. నిక్.ఇన్ ద్వారా చేసు కోవచ్చన్నారు. చట్ట విరుద్ధంగా దత్తత తీసుకున్న వారికి 3 నుండి 7 సంవత్సరాల వరకు కఠిన కారాగార శిక్ష, లక్ష రూపాయల జరిమానా విధించే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ పీడీ హేనా సుజన్,బాలల సంరక్షణ అధికారి బి.సురేష్ పాల్గొన్నారు.

**దత్తతకు మార్గ దర్శకాలు :** కేంద్ర ప్రభుత్వం నూతనంగా రూపొం దించిన మార్గదర్శకాల ప్రకారం దత్తత పొందుట అతి సులభతరం దత్తత పొందుటకు అవసరమగు ధృవపత్రాలు పాన్ కార్డ్, ఆదాయ ధ్రువపత్రం, వయస్సు ధ్రువీకరణ పత్రం, దంపతుల ఫోటో, నివాస ధృవపత్రం, వివాహ ధృవపత్రం, ఆరోగ్య ధృవీకరణ పత్రం (హెచ్ ఐవి, విడిఆర్‌ఎల్, టిబి, హెచ్‌బిఎస్‌ఏజి). దత్తత పొందుటకు సులభ తరమైన ఆరు దశలు మొదటి దశ: దత్తత పొందుగోరు తల్లిదండ్రులు వారి యొక్క పాన్ కార్డు ద్వారా వెబ్ సైట్ నందు నమోదు చేసుకోవాలి. రెండవ దశ: సిద్ధం చేసుకున్న ధృవపత్రాలను వెబ్సైట్ నందు వారి యొక్క లాగిన్ ఐ.డి ద్వారా 30 రోజుల్లోపు అప్లోడ్ చేసి సదరు దత్తత ఏజెన్సీ వారికి గృహ అధ్యయన నివేదిక సమయంలో రూ. 6000లు డి.డి సమర్పించవలెను. మూడవ దశ: సదరు దత్తత ఏజెన్సీ వారు గృహ అధ్యయన నివేదికను తయారుచేసి వెబ్సైట్ నం దు అప్లోడ్ చేయటం. నాలుగో దశ: సదరు అర్జీదారు దారు కోరుకున్న బిడ్డను రిఫర్ చేస్తూ వారి మొబైల్ కు సమాచారం అందుతుంది. ఆ సమాచారం ప్రకారం 48 గంటల్లోపు వెబ్సైట్ నందు లాగిన్ అయ్యి సదరు బిడ్డను నచ్చితే రిజర్వు చేసుకోవలెను. ఐదవ దశ: రిజర్వ్ చేసుకున్న బిడ్డను 20 రోజుల్లోపు పోలికలు సరిపోల్చుటకు సదరు దత్తత ఏజెన్సీ దగ్గరకు వెళ్లి బిడ్డ నచ్చిందని ఆమోదం తెలియజేసి రూ.



50,000లు డి.డి సమర్పించి బిడ్డను పొందవచ్చును. ఆరోవ దశ: బిడ్డను పొందిన వారం రోజుల్లోపు సదరు దత్తత ఏజెన్సీ వారు దత్తతకు సమర్పించిన ధ్రువ పత్రాలన్నిటిని స్తానిక కుటుంబ న్యాయ స్థానం నందూసమర్పించి కోర్టు ఉత్తర్వులు ప్రతిని పొందవలెను.

# సోలార్ ఒప్పందంలో అవినీతికి పాల్పడ్డ జగన్

### అప్పట్లో ప్యానల్ ఖర్చు రూ.15 కోట్లు

### ప్రస్తుతం రూ.50 లక్షలే

### బుకై బుకాయిస్తామంటే కుదరదు



**నెల్లూరు, నవంబర్ 29, ప్రభాతవార్త-వైద్యం** సోలార్ విద్యుత్ ఒప్పందాల్లో జగన్‌మోహన్‌రెడ్డి ముమ్మాటికి అవినీతికి పాల్పడ్డాడని తెలుగుదేశం పార్టీ సర్వేపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యేసోమిరెడ్డ చంద్రమోహన్‌రెడ్డి ఆరోపించారు. శుక్రవారం నగరంలోని జిల్లా టీడీపీ కేంద్ర కార్యాలయంలో సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోలార్ విద్యుత్ కొనుగోలు ఒప్పందాల కోసం జగన్‌మోహన్‌రెడ్డి లంచం తీసుకున్నారని ఎఫ్‌బీఐ ఇప్పటికే స్పష్టం చేసిందని ఆరోపించారు. నిన్న జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో చంద్రబాబునాయుడు ప్రభుత్వహయాంలో యూనిట్ రూ.5కి కొనుగోలు చేస్తే తాను రూ.2.49 కొనుగోలు చేశామని చెప్పాడని, 2014 లో ఒక మెగా వాట్ విద్యుత్ ఉత్పత్తికి అవసరమైన సోలార్ ప్యానల్స్ ఇతర పరికరాల కోసం రూ.15 కోట్లు ఖర్చయ్యేది ఇప్పుడు అవే పరికరాలు రూ.50లక్షలకు వచ్చేస్తున్నాయన్నారు. ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవుతున్న టెక్నాలజీతో ఇలాంటి పరికరాల ధరలు తగ్గుతున్నాయనే కనీస పరిజ్ఞానం కూడా జగన్‌మోహన్‌రెడ్డికి లేకుండా పోయిందన్నారు. 1994లో నేను మొదటిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన సమయంలో అప్పుడప్పుడే సెల్ ఫోన్లు వస్తున్నాయని, వాకీ టాకీలా ఉండే ఫోన్ ను నేను వాడానని ఆయన తెలిపాడు. అప్పట్లో నేనుఅవుట్ గోయింగ్ కాల్ చేసినా, నాకు ఇన్‌కమింగ్ కాల్ వచ్చినా నిమిషానికి రూ.16 పడేదన్నారు. ఇప్పుడు జస్ట్ మంత్లీ చార్జెస్ చెల్లిస్తే ప్రపంచంలో ఎక్కడికైనా ఉచితంగా చేసుకునే సౌలభ్యాన్ని టెక్నాలజీ తెచ్చిపెట్టిందన్నారు. టెక్నాలజీ తెచ్చిన మార్పులను జగన్‌మోహన్‌రెడ్డి విస్మరించి 2014 ధరలతో పోల్చి తక్కువని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. 2021లో గుజరాత్ యూనిట్ రూ.1.99కే సోలార్ విద్యుత్ కొనుగోలుకు ఒప్పందం చేసుకుంది. అదే సమయంలో జగన్‌మోహన్‌రెడ్డి యూనిట్‌కు 50 పైసలు పెంచి ఒప్పందం చేసుకున్నాడని చంద్రమోహన్‌రెడ్డి వెల్లడించారు. ఆదాని నుంచి రూ.1750 కోట్లు లంచంగా తీసుకునే 50 పైసలు పెంచి రూ.2.49కి ఒప్పందం కుదుర్చుకున్నాడని చెప్పాడు. జగన్‌మోమన్‌రెడ్డి అప్పట్లో గుజరాత్ కన్నా 10 పూసలో, 20 పైసలో తగ్గించి ఇప్పుడు గొప్పలు చెప్పుకోవుంటే బాగుండేదన్నారు. 2014 ధరలకు 2021లో పోల్చుకుని తాను గొప్పని చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఆదానీ తనకు లంచం ఇచ్చినట్లు ఎక్కడుందని జగన్‌మోహన్‌రెడ్డి బుకాయించడం కూడా వినతిపత్రమేనన్నాడు. అమెరికా సెక్యూరిటీస్ అండ్ ఎక్ఛ్సేంజ్ కమీషన్(సెక్) దర్యాప్తు నివేదికలో ఏపీ చీఫ్ మినిస్టర్ అని స్పష్టంగా ప్రస్తావించిందని తెలియజేశాడు. ఏపీ చీఫ్ మినిస్టర్‌ను గౌతమ్ ఆదానీ కలిసిన ముడుపుల విషయం మాట్లాడిన తర్వాతే సెకీతో ఒప్పందానికి ఏపీ అంగీకరించిందని అజ్యూర్ ప్రతినిధులకు ఆదానీ గ్రూప్ సమాచారం పంపిందని సెకీ స్పష్టం చేసిందన్నారు. 2021లో ఏపీ చీఫ్ మినిస్టర్ అంటే జగన్‌మోహన్‌రెడ్డి కాదా.. ఈ విషయం చిన్నపిల్లలను అడిగినా చెప్తారన్నారు. జగన్‌మోహన్‌రెడ్డిని ఏపీకి మాజీ ముఖ్యమంత్రి అని చెప్పుకునేందుకు కూడా సిగ్గుపడే పరిస్థితి వస్తోందని పేర్కొన్నారు. రెండు డజన్ల కేసులతో పన్నెండేళ్లుగా ఈడీ, సీబీఐలు తనను ఏం పీలకలేకపోయారనే ధీమాతో జగన్‌మోహన్‌రెడ్డి ఉన్నట్టున్నాడన్నారు. ఇప్పుడు జగన్‌రెడ్డి బుక్ అయింది అంతర్జాతీయ స్థాయిలో.. బుక్ చేసింది ఫెడరల్ బ్యూర్ ఆఫ్ ఇన్విస్టిగేషన్(ఎఫ్‌బీఐ) అండ్ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్చేంజ్ కమీషన్(సెకీ) అవి ప్రపంచంలో అత్యంత ప్రాధాన్యం కలిగినవని మరిచిపోవద్దని ఆయన హెచ్చరించాడు. జగన్‌మోహన్‌రెడ్డి లంచం తీసుకున్నాడని స్పష్టంగా బయటకు వస్తే.. అది తాను కాదు.. 2021లో ఉన్న అప్పటి సీఎం అని చెప్పడం విచిత్రంగా ఉందని చెప్పాడు. సీఎంగా జగన్‌రెడ్డి చేసిన పాపాలతో రాష్ట్రంతో పాటు ప్రజలు నష్టపోయారు. పరిశ్రమలు, పెట్టుబడులు, ఉద్యోగాలను కోల్పోయారని ఆరోపించారు. రెండు డజన్ల కేసులు సంగతేమో కాని.. ఈ కేసుకు సంబంధించి మాత్రం కొద్ది నెలల్లోనే జగన్‌మోహన్‌రెడ్డి ఫలితం అనుభవించకతప్పదని సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి హెచ్చరించారు.

# స్వప్రయోజనాల కోసం రూ. 9లక్షల 60వేల కోట్లు అప్పు

### ప్రతి కార్పొరేషన్‌ని తాకట్టు పెట్టిన ఘనుడు జగన్

### నియంత్రత్వ పాలనతో ఆర్టీసీ అధోగతి

### ప్రజలు ఉద్యోగులు సంస్థ ప్రయోజనాలు గాలికి



**నెల్లూరు, నవంబర్ 29, ప్రభాతవార్త – వైద్యం** గత వైసీపీ ప్రభుత్వం, జగన్‌మోహన్‌రెడ్డి తన స్వప్రయోజనాల కోసం రాష్ట్ర ఖజనాన్ని రూ.9లక్షల 65వేల కోట్ల రూపాయలకు పైగా కొల్లగొట్టి అప్పుల పాలు చేసిన ఘనుడని భారతీయ జనతా పార్టీ జాతీయ కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు, నెల్లూరు ఆర్టీసీ జోనల్ ఛైర్మన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి ధ్వజమెత్తారు. శుక్రవారం నగరంలోని మద్రాసు బస్టాండ్ సమీపంలో ఉన్న డీఆర్ ఉత్తమ్ హోటల్లో సురేష్ విలేకర్ల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ ఉద్యోగులను ఆర్టీసీలో కలుపుకునే సందర్భంలో పెద్దల మాటలను పెడచెవిన పెట్టి, ఓట్ క్యాచింగ్ నినాదాలతో లక్షల కోట్ల ఆస్తులు ఉన్న ఆర్టీసీ పై కన్నేసి ప్రభుత్వంలో విలీనం చేశాడని సన్నపురెడ్డి ఆరోపించారు. ప్రజల, ఉద్యోగుల, సంస్థ ప్రయోజనాలను జగన్ కాలరాశాడన్నారు. ప్రభుత్వంలో ఆర్టీసీని విలీనం జగన్‌కి ఉద్యోగులు పాలాభిషేకం చేయడం జరిగిందన్నారు. నేడు జగన్ చేసిన మోసాలు యటకి రావడంతో ఆర్టీసీలో ప్రతి పని చేసే ప్రతి ఒక్కరూ ఏమి చేయలేని పరిస్థితుల్లో ఉన్నారన్నారు. విలీనం అనంతరం ఆర్టీసీ క్రెడిట్ సొసైటీ లో ఉన్న వాళ్ల ధనంతో పాటు, ఆర్టీసీ ఆస్తుల ను సైతం జగన్ తాకట్టు పెట్టాడని విమర్శించారు. చరిత్రలో ప్రతి కార్పొరేషన్‌ని తాకట్టు పెట్టిన ఘనత జగన్‌కి దక్కుతుందన్నారు. ఈపీఎఫ్‌కి సంబంధించినవన్నీ పెండింగ్లో ఉన్నాయన్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసిన తర్వాత అందులో పని చేస్తున్న కార్మికులు తీవ్రంగా నష్టపోయారని, ఆ సమస్యలను పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం చేపడుతూ ఉండటం హర్షనీయమని అన్నారు. బస్టాండ్‌ల వద్ద ట్రాపిక్ సమస్యలు ఉన్నాయనివాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ట్రాఫిక్ సమస్యలు పరిష్కరించాలని ఎస్పీ, డీఎస్పీలను కోరడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కనీసం బస్సులు కూడా వెళ్లలేని దయనీయమైన స్థితికి రోడ్లను తీసుకొచ్చారని ఆయన విమర్శించారు. ఆర్టీసీ అభివృద్ధికి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వద్ద నుండి నెల్లూరు జిల్లాలోని మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, నారాయణలతో ఎమ్మెల్యేలతో కలిసి అభివృద్ది పరిచేందుకు తన వంతు కృషి చేస్తానని తెలియజేశారు. రిటైర్డ్ ఉద్యోగుల అవస్థలు వర్ణనా తీతమన్నారు. అన్ని శాఖలలో పని చేసే ప్రభుత్వ ఉద్యోగులు లాగానే ఆర్టీసీలో పని చేసి రిటైర్డ్ ఏ సమయానికి వారికి రావాల్సిన ప్రాఫిట్స్ పెన్షన్ సమయానికి రాక సంవత్సరాల పాటు కార్యాలయాల చుట్టూ తిరగడం జరిగిందన్నారు. ఇక ముందు అలా కాకుండా వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామని తెలిపారు. ఇప్పటికిప్పుడు అన్ని చేసేస్తామని నేను చెప్పలేనని అన్నారు. క్రమేణ ఆర్టీసీని అభివృద్ధి పథంలో నడిపించి ప్రజలకు మెరుగైన రవాణా వ్యవస్థను కల్పించే లక్ష్యంగా పని చేస్తానని ఆయన అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు వంశీధర్‌రెడ్డి, నమామి గంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్, జిల్లా కార్యదర్శి చిలకా ప్రవీణ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు, ముక్కు రాధాకృష్ణ గౌడ్, గిరి కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మహాకాళేశ్వరునికి వైభవంగా భస్మాభిషేకం



**రాపూరు,నవంబరు29ప్రభాతవార్త :** మండల కేంద్రమైన రాపూరులోని శ్రీ రామనాథేశ్వర స్వామి(శివాలయంలో) శుక్రవారం కార్తీక మాస శివరాత్రి సందర్భంగా వైభవంగాభస్మాభిషేకం నిర్వహించారు. ఇందులో బాగంగా ఆలయ ప్రాంగణంలోని మండపంలో తాత్కలికంగా మహా శివ లింగాన్ని ప్రతిష్టించారు. స్వామి వారికి ఉజ్జయిని మహాకాళేశ్వర స్వామి ఆలంకారం నిర్వహించి దీపోత్సవం నిర్వహించి, అనంతరం మహా భస్మాభిషేకం నిర్వహించారు.తదుపరి శ్రీ మహా కాళేశ్వరునికి రుద్రహరతులు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని మహా శివుని భస్మాభిషేకాన్ని దర్శించుకోని పూజలు నిర్వహించారు.ఆలయ ప్రధానార్చకులు కారంచేటీ వెంకటేశ్వర్లు, కారంచేటీ రామనాథేశ్వర శర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు వేధ మంత్రోఛ్చారణల మధ్య శాస్రోక్తంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు.

## శ్రీ మహావిష్ణువు శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో అన్నదానం



**రాపూరు,నవంబరు29ప్రభాతవార్త :** కార్తీక మాసం సందర్భంగా ఆయ్యప్ప మాలాదారణ చేసిన స్వాము లకు రాపూరులోని శ్రీశ్రీశ్రీ మహావిష్ణువు,శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి వారి ఆలయంలో దాతల సహకారంతో నిర్వహిస్తున్న మద్యాహ్న అన్నదాన కార్యక్రమం 28వ రోజైన శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఇందులో బాగంగా శుక్రవారం ఉదయం ఆలయంలోని శ్రీ మహాలక్ష్మీ అమ్మవారికి,శ్రీ మాళికాపురత్తమ్మ అమ్మవారికి పాలు,పెరుగు,తేనే.నెయ్యి,పంచదారలతో పంచామృతాభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు,అయ్యప్ప స్వాములు,గోవింద స్వాములు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకోని అన్న ప్రసాదాలు స్వీకరించారు.

## గురుకుల పాఠశాలలో బాలల అభివృద్ధిపై అవగాహన సదస్సు



**చేజర్ల నవంబర్ 29 ప్రభాతవార్త :** చేజర్ల మండలం అదూరుపల్లిలోని అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో శుక్రవారం మహిళా సాధికారత మరియు బాలల అబివృద్ధి పై అవగాహన సదస్సు నిర్వహించారు.స్త్రీ మరియు శిశు సంక్షేమ సాధికారత శాఖ ప్రాజక్టు డైరక్టర్ బి.హేన సుజన సూచనల మేరకు ఈకార్యక్రమాన్ని జరిపారు. బేటిబచావో బేటి పడావో బాల్య వివాహాలు అరికట్టడం బ్యాడ్ టచ్,గుడ్‌టచ్,రక్తహీనత వలన కలిగే నష్టాల గురించి ఈ సదస్సులో వివరించారు. సఖివన్‌స్టాప్ సెంటర్ సిబ్బంది బాల్య వివాహాల నిరోధక చట్టం 2006 గురించి వివరణ సమావేశం నిర్వహించారు. మహిళలకు మరియు పిల్లలకు అందుబాటులో చైల్డ్ అండ్ ఉమన్ హెల్ప్‌లైన్ నెంబర్స్ గురించి 1098,181, 112, ఉన్న చట్టపరమైన రక్షణలో మరి సహాయ వ్యవస్థలపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో ఐదవ తరగతి నుండి పదోవతరగతి విద్యార్థులు, ప్రిన్సిపల్ శైలజా కుమారి, ఉపాధ్యాయినిలు నాగలలిత, పి.గజలక్ష్మీ, సఖివన్‌స్టాప్ సెంటర్ నుండి పారా లీగల్ ప్రశాంతి,సోషల్ కౌన్సిలర్ టి కమల, కేస్ వర్కర్,జి.సాధన, ఐసిడిఎస్ సిడిపిఒ పి.సునీలత, అంగన్‌వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న పెయ్య దూడల ప్రదర్శన



**వరికుంటపాడు,నవంబర్ 29,ప్రభాతవార్త :** రాష్ట్రీయ గోకుల్ మిషన్,జిల్లా పశుగణాభివృద్ధి సంఘం,పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో కనియంపాడు గ్రామంలో నిర్వహించిన పెయ్య, లేగ దూడల ప్రదర్శన ఆకట్టుకు ంది.మండల పశు వైద్యాధికారి రాఘవేంద్రశర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ప్రదర్శనకు పశు పోషకులు తమ తమ లేగదూడలను ప్రత్యేకంగా అలంకరి ంచి,ప్రదర్శించారు.ఈ కార్యక్రమములో తెలుగు దేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పోలు బోయిన శ్రీకాంత్ యాదవ్ ముఖ్య అతిధిగా పాల్గొని ,రిబ్బన్ కట్ చేసి ప్రదర్శనను ప్రారంభించారు.అనంతరం విజేతలకు బహుమతులను అందజేశారు.పోషక ద్రావణాలను,నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమములో డిఎల్‌డిఎ జిల్లా విస్తరణాధికారి డాక్టర్ శ్రీనివాసరావు,దుత్తలూరు పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ ఎన్.చంద్రశేఖర్‌రెడ్డి,పశు సంవర్ధక శాఖ,వ్యవసాయశాఖ సిబ్బంది,పాడి రైతులు పాల్గొన్నారు.

## ఎన్‌ఎంఎంఎస్ గ్రాండ్ టెస్ట్

**వింజమూరు, నవంబర్29ప్రభాతవార్త:** వింజమూరులోని బాలుర ఉన్నతపాఠశాలలో ఎన్‌ఎంఎంఎస్ గ్రాండ్ టెస్ట్ డిసెంబర్1వ తేదీన స్కూల్ అసిస్టెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిసు ్తన్నట్లు సైన్స్ ఉపాధ్యాయుడు అబ్దుల్‌కలాం, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు సి.హెచ్.మహేంద్ర తెలిపారు.ఈ పరిక్షకు దాదాపు 10ఉన్నతపాఠశాలల నుండి 200మంది విద్యార్థులు హాజరవుతారని తెలిపారు. ఈ పరిక్షల నిర్వహణకు ప్రవాసభారతీయుడు జయచంద్రబాబు,విఠల్ రెడ్డి లు ఆర్థిక సాయమందిస్తారన్నారు. నెల్లూరుజిలా ్ల స్కూల్ అసిస్టెంట్ అసోసియేషన్ ఇన్‌చార్జ్ సి.హెచ్.శివశంకర్ నేతృత్వంలో ఉదయం 8గంటలకు పరిక్ష ప్రారంభమవుతుందని కావున విద్యార్థులు పరిక్షా సమయానికి ముందుగానే పరిక్షా కేంద్రానికి హాజరు కావాలని కోరారు.

## బయో వ్యర్థాల నిర్వహణ పక్కాగా నిర్వహించాలి



**నెల్లూరు నవంబర్ 29, ప్రభాతవార్తవైద్యం** బయో వేస్ట్మేనేజ్మెంట్ కు సంబందించిన బయో వ్యర్థాల నిర్వహణ పక్కాగా నిర్వహి ంచాలని దర్గామిట్టలోని ప్రభుత్వ పెద్దా స్పత్రి అడ్మినిస్ట్రేషన్ హెచ్డీ డాక్టర్ కళారాణి సూచించారు. శుక్రవారం ఆస్పత్రిలో పని చేస్తున్న పారిశుధ్యసిబ్బందికి వ్యర్థాల నిర్వహణపై ఎస్ఎస్ బయోమెడికల్ వేస్ట్ మేనేజ్ సంస్థ వారితో శిక్షణ ఇప్పించారు. ఈ సందర్భంచా. డాక్టర్ కళారాణి మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలను అనుసరించి వ్యర్థాల నిర్వహణలో 6 రకాల రంగుల్లో దస్త్బేర్లు ఏర్పాటు చేశామన్నారు. నలుపు, పసుపు, ఆరెంజ్, ఆకుపచ్చ ఇలా ఏర్పాటు చేసిన ఎస్టబిన్ లో వేయాల్సిన వ్యర్థాలు వివరించారు. నల్లరంగు గుచ్చుకునే వస్తువులు, నీడిల్స్, పగులగొట్టిన ఇంజక్షన్ చేసాలు వేయాలన్నారు. జనరల్ వేస్ట్ అంతా ఆరెంజ్ కలర్ డబ్బాలో వేయాలన్నారు. అలా కాకుండా అంతా కలిపేస్తే వాటిని తరలించే మున్సిపల్ సిబ్బందికి పలు జబ్బులు రా వడంతో పాటు గాయాలపాలవుతారన్నారు. ఇందువల్ల నిబంధనలు పాటించాలని తెలిపారు. అలా నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకుంటాడన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ బయోకేర్ బ్రాంచ్ మేనేజర్ ప్రవీణ్ రెడ్డి, ట్రైనింగ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆనకట్ట ఆధునీకరణ పనులు పరిశీలన



**ఉదయగిరి, నవంబర్ 29, ప్రభాతవార్త :** ఉదయగిరి పట్టణ ఆనకట్ట ఆధునీకరణ పనులను శుక్రవారం ఇరిగేషన్ శాఖ ఈఈ ఆర్ వెంకటేశ్వర్లు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ కొలను ఆధునీకరణకు ప్రభుత్వం తొమ్మిది కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసిందన్నారు. ఈ నిధులతో గుత్తేదారు ఆనకట్ట ఆధునీకరణ, ఇరువైపులా రాతి కట్టడం విద్యుత్ లైట్లు ఏర్పాటు, ట్రాక్ తదితర అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ చంద్రమౌళి గుత్తేదారు అక్కిభాస్కర్‌రెడ్డి, సిబ్బంది షేక్ వాజిద్ తదితరులు పాల్గొన్నారు.

## 1న యాదవ కార్తీక వనభోజన కార్యక్రమం



**ఉలవపాడు, నవబర్ 29, ప్రభాతవార్త :** డిసెంబర్ ఒకటో తేదీ కొత్తపట్నంలోని నల్లూరి గార్డెన్స్ నందు యాదవ కార్తీక వన భోజన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఉమ్మడి ప్రకాశం జిల్లా యాదవ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షుడు మిరియం శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని యాదవ కులస్తులందరూ పాల్గొని ఐక్యతను చాటాలని శ్రీనివాసులు తెలిపారు. ఉదయాన్నే సముద్ర స్నానం కార్యక్రమం అనంతరం పూజా కార్యక్రమం జరుగుతుందని సభా కార్యక్రమంలో పరిచయ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ పెద్దలు పాల్గొంటారని శ్రీనివాసులు తెలిపారు.

## పాఠశాలకు సీలింగ్ ఫ్యాన్స్ బహూకరణ



**నెల్లూరు,నవంబరు29 ప్రభాత వార్త – విద్య :** పిఎంపీ అసోషియేషన్ ఆధ్వ ర్యంలో శుక్రవారం నగరంలోని స్దానిక బుజబుజనెల్లూరులోని డివిఎ స్ఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు సీలింగ్ ఫ్యాన్‌లను బహూక రించారు .ఈ కార్యక్రమంలో 29వ డివిజన్ కార్పోరేటర్ బద్దెపూడి నరసింహగివరి పాల్గొని మాట్లాడారు.పిఎంపి అధ్యక్షులు వేణుగోపాల్ తండ్రి రమణయ్య వర్ధంతి సందర ్భంగా ఫ్యాన్స్‌ను బహూకరించటం సంతోషంగా ఉందన్నారు. ఆందరూ ఇటువంటి సేవా కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీదేవి, విజయగోపాల్, వేణు, జయప్రకాష్, శేషయ్య, డి.శ్రీనివాసులు, సాయి, పాఠశాల హెచ్ఎం.మల్లిఖార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

## నేడే పెన్షన్‌పంపిణీ : ఎంపిడిఒ ప్రసన్నకుమారి



**అనుమసముద్రంపేట,నవంబర్29ప్రభాతవార్త:** శనివారం ఉదయం 6గంటల నుండి గ్రామ సచివాలయ సిబ్బంది వారికి కేటాయించిన క్లస్టర్లలో పెన్షన్ పంపిణీ చేస్తారని ఏఎస్‌పేట ఎంపిడిఒ ప్రసన్నకుమారి తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలానికి డిసెంబర్ నెలకు 4959 పెన్షన్లు విడుదలయ్యాయని , దానికి సంబంధించి 2,11,71,500రూపాయలు డ్రాచేసి సంబంధిత సచివాలయ సిబ్బందికి అందజేశామన్నారు. నవంబర్ నెల నుండి తాత్కాలికంగా గ్రామంలో లేని వారికి మూడు నెలల పాటు పెన్షన్ ఇవ్వడం జరుగుతుందని, అలాగే భర్త చనిపోతే భార్యకు అదే నెలలో వితంతు పెన్షన్ మంజూరుచేస్తామన్నారు. సచివాలయ సిబ ్బంది స్థానిక ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకొని పెన్షన్ పంపిణీ చేయాలన్నారు.

## అభినందన సభా స్థలాన్ని పరిశీలించిన సిఐ



**వింజమూరు, నవంబర్ 29 ప్రభాతవార్త:** వింజమూరు ఎస్‌వి కన్వెన్షన్ హాల్ కేంద్రంగా డిసెంబర్ 3న జరిగే ఉదయగిరి నియోజకవర్గ స్థాయి తెలుగుదేశంపార్టీ కార్యకర్తల అభినందన సభా స్థలాన్ని కలిగిరి సిఐ వెంకటరమణ, వింజమూరు ఎస్ఐ వీరప్రతాప్ , టిడిపి కార్యాలయ పొలికల్ మేనేజర్ మాలేపాటి చైతన్య, మాజీ సొసైటీ చైర్మెన్ జూపల్లి రాజారావ్‌లు శుక్రవారం పరిశీలించారు. ఆత్మీయ సమావేశం ఎమ్మెల్యే కాకర్ల సురేష్ , ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి కార్ పార్కింగ్ స్థలాన్ని, సభా స్థలాన్ని పరిశీలించారు. ఉదయగిరి నియోజకవర్గం నుండి 3వ తేదీన వింజమూరులోజరిగే ఆత్మీయ సమావేశానికి పెద్ద ఎత్తున టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని మాలేపాటి చైతన్య కోరారు.

## దోమల నివారణకు ఫాగింగ్ కావలి మున్సిపల్ కమీషనర్





**కావలి, నవంబర్29 ప్రభాతవార్త :** కావలి పట్టణంలో దోమల నియంత్రణను దృష్టిలో పెట్టుకుని పారిశుధ్యవిభాగం ఆధ్వర్యంలో ఫాగింగ్ చేయడం జరుగుతుందని కావలి మున్సిపల్ కమీషనర్ జి.శ్రావణ్‌కుమార్ తెలిపారు. గత కొన్నిరోజులుగా వివిధ వార్డుల్లో దోమల్ని నియంత్రించేందుకు ఫాగింగ్ చేస్తున్నామన్నారు. అందులోభాగంగా శుక్రవారం కావలి పట్టణ 33వవార్డులో ద్వారకాలాడ్జి, కల్వర్టులు, రైల్వేరోడ్డు ప్రాంతాల్లో ఫాగింగ్ చేయడం జరిగిందన్నారు. ఇకనుంచి ప్రతిరోజూ ఫాగింగ్ ద్వారా దోమల్ని నియంత్రించడం జరుగుతుందన్నారు. పట్టణంలో ఏ సమస్యఉన్నా ఎక్కడా చెత్త,చెదారాలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని కమీషనర్ తెలిపారు.

**–మురికికాలువల్లో పూడికతీత...** కావలి పట్టణంలోని ట్రంకురోడ్డు ప్రధాన కాలువల్లో పూడికతీత పనులు చేస్తున్నట్లు మున్సిపల్ కమీషనర్ జి.శ్రావణ్‌కుమార్ తెలిపారు. వర్షాకాలంవల్ల మురుగునీరు కాలువల్లో పారుదల చేపట్టాలన్న ఉద్దేశంతో పూడికతీతపనులు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమం యుద్ధప్రాతిపదికన ముగించాలని ఆయన అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. పట్టణ పారిశుధ్యవిషయంలో ఎటువంటి రాజీపడే పరిస్థితిలేదని ఆయన తెలిపారు.

## గ్రామాల అభివృద్ధి కి శ్రీకారం

**వరికుంటపాడు,నవంబర్ 29,ప్రభాతవార్త :** కూటమి ప్రభుత్వం లో ప్రతి గ్రామ అభివృద్ధి శ్రీకారం చుట్టారని తెలుగుదేశం పార్టీ యూనిట్ ఇన్‌చార్జీ నాదెండ్ల రాజేంద్ర అన్నారు.శుక్రవారం మండలంలోని పెద్దిరెడ్డిపల్లి గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమములో భాగంగా సిమెంటు రోడ్డు నిర్మాణాన్ని చేపట్టారు.గ్రామంలో ప్రతి వీధి లో సీసీ రోడ్లను నిర్మించాలనే ధ్యేయంతో ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు.వరికుంటపాడు మండలంలో ఉదయగిరి శాసన సభ్యులు కాకర్ల సురేష్, టిడిపి మండల కన్వీనర్ చంద్ర మధుసూధన్ రావు ఆధ్వర్యంలో ప్రతి గ్రామము అభివృద్ధి పథం లో దూసుకుపోవడమే కాక రాష్ట్రంలో ప్రత్యేక స్థానం సాధించేలా పనులు జరుగుతున్నాయన్నారు.ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఉదయగిరి నియోజకవర్గంలో పరిశ్రమలు స్థాపనకు కృషి చేస్తున్నారని కొనియాడారు.ఈ కార్యక్రమములో టిడిపి గ్రామ బూత్ కన్వీనర్ గురుస్వామి ,టిడిపి సీనియర్ నాయకులు అడుసుమల్లి రమేష్ బాబు,గ్రామ పార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 11 న శోభాయాత్రను విజయవంతం చేద్దాం



**నెల్లూరు ప్రభాతవార్త :** అన్న మయ్య కళాక్షేత్రం పునరంకిత ఉత్సవ ర్యాలీని విజయవంతం చెయ్యాలని నెల్లూరు జిల్లా మం డలాలు కమిటీ నెంబర్లు నెల్లూరు కార్యదర్శి అధ్యక్షులు పిలుపు మేరకు శుక్రవారం శేషారెడ్డి కమి టీ హాల్లో సమావేశాన్ని నిర్వహించాము తిరుమల ఆలయం తో పాటు అనుబంధ ఆలయాలలో హరినామ సంకీర్తనలు చేపట్టాలని శోభాయాత్ర నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో శ్రీ అన్నమయ్య కళాక్షేత్రం రాష్ట్ర కార్యదర్శి.. సంక్రాంతి వెంకయ్య రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు రవణమ్మ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు ఆర్ వంశీకృష్ణ రెడ్డి ఇతరులు తల్లు మండలాల జిల్లాల నాయకులు పాల్గొన్నారు

## ఘనంగా ఆవాజ్ ఆవిర్భావ వేడుకలు



**ఉదయగిరి, నవంబర్ 29, ప్రభాతవార్త :** ఆవాజ్ కమిటీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఉర్దూ పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులకు కమిటీ సభ్యులు పెన్నులు , బిస్కెట్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. శుక్రవారం మండల పరిధిలోని బిజ్జంపల్లి ఉర్దూ పాఠశాలలో ఆవాజ్ కమిటీ 23వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆవాజ్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ కమిటీని స్థాపించి 22 సంవత్సరాలు ముగించుకుని 23వ సంవత్సరం అడుగు పెట్టిన సందర్భంగా మైనార్టీ డవలప్‌మెంట్ ఫారం అభివృద్ధి భద్రత లౌకికవాదం అనే నినాదంతో మైనార్టీ సమస్యలపై 22 సంవత్సరాలు పూర్తిగా పని చేసి 23వ సంవత్సరంలో అడుగు పెట్టామని రోజురోజుకు ముస్లింలపై పెరుగుతున్న అన్యాయాలు అక్రమాలపై కమిటీ ముస్లింలకు వెన్నంటి ఉంటుందని ప్రస్తుత మండలంలో ముస్లిం భూ సమస్యపై కమిటీ పోరాటం చేస్తుందని వెంటనే సమస్యను పరిష్కరించాలని మసీదు మౌజన్ ఇమాములకు జీతాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు హుమేర అవాజ్, కమిటీ సభ్యులు నాయబ్ రసూల్, భాషా, రజాక్, అన్వర్, మసీదన, ఇమామ్, మొజన్లో తదితరులు పాల్గొన్నారు.

## పోస్ట్ ఆఫీసులో మహిళల క్యూ

**ఉదయగిరి, నవంబర్ 29, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహిళలకు నెలకు రూ.1500 అందజేస్తుంది అన్న పుకార్లు షికార్లు చేయడంతో పోస్టు ఆఫీసుల్లో మహిళలు క్యూ కడుతున్నారు. పోస్టాఫీసు లో అకౌంట్ చేసుకుంటేనే రూ.1500 లు జమఅవుతాయని పలు వదంతులు వ్యాపించడంతో మహిళలు పూర్తి స్థాయిలో తమ సమయాన్నంతా పోస్టాఫీసుకి పరిమితం చేస్తున్నారు. ఇప్పటికే బ్యాంకు అకౌంట్లు ఉన్న వారు ఆధార్ ఎన్‌పీసీఐ తో లింక్ చేసుకోవాలని కొందరు ప్రచారం చేస్తున్నారు. దీంతో గ్రామీణ ప్రాంత మహిళలు పట్టణ ప్రాంత మహిళలు తేడా లేకుండా అకౌంట్ల కోసం ఎగబడుతున్నారు. ఈ విషయంపై ప్రభుత్వం ఇంత వరకు ఎలాంటి ప్రకటన విడుదల చేయకపోవడం అందరికి తెలిసిందే. ఈ ప్రచారానికి అడ్డుకట్ట లేకపోతే అధికార పార్టీకి చెడ్డపేరు వస్తుంది అంటూ తెలుగుదేశం పార్టీ నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ అక్రమకేసుపై విచారణ జరిపి న్యాయం చేయండి

**ఆత్మకూరు, నవంబర్29ప్రభాతవార్త:** చేజర్ల మండలం నాగులవెలటూరు గ్రామంలో జరిగిన సంఘటనమీద తనపై అక్రమంగా నమోదు చేసిన ఎసీ ్స,ఎస్టీ అట్రాసిటీ కేసుపై విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని ఆగ్రామానికి చెందిన డ్వాక్రా , పొదుపుసంఘాల విఒఎ కూచి సుజాత కోరారు. ఆత్మకూరు డియస్పీ కె.వేణుగోపాల్‌కు శుక్రవారం ఈమేరకు వినతిపత్రం అందజేశారు. తాను విఒఎగా పనిచేస్తున్నానని నాగులవెలటూరు గ్రామంలోని అంబేద్కర్ పొదుపు సంఘానికి సంబంధించిన సమావేశం తన విధుల్లో భాగంగా నిర్వహిస్తున్నానన్నారు. ఈసందర్భంగా 10మంది సభ్యులుగా ఉన్న ఈ గ్రూపులో మరో సభ్యు రాలైన జివ్విగుంట వరలక్ష్మి అనే సభ్యురాలు బ్యాంకు నుండి పొదుపు సంఘం ద్వారా 65వేలు రుణం తీసుకు ందన్నారు. ఈరుణానికి సంబంధించి తిరిగి చెల్లింపులు సక్రమంగా లేవని గ్రూపుకు చెందిన 9మంది సభ్యులు తమ దృష్టికి తేవడంతో తాము ఈ విషయాన్ని వరలక్ష్మిని అడిగామన్నారు. అందుకు ఆమె ఆగ్రహించి తనను దూషించి సమాచారాన్ని తాను పనిచేసే ఇంటి యజమాని కేశవచౌదరి దృష్టికి తీసు కెళ్ళిందన్నారు. ఆయన తనను నానాదుర్భాషలాడాడని, తనపై దాడిచేసి గాయపరిచాడని ఈ మేరకు తాను చేజర్ల పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో ఆగ్రహించిన కేశవచౌదరి వరలక్ష్మిద్వారా తనపై అట్రాసిటీ కేసు విధించారని ఈసంఘటనపై సమగ్రంగా విచారించి కేశవచౌదరి పైచర్యలు తీసుకోవాలని ఆమె కోరారు.

## విద్యార్థులకు పండ్లు పంపిణీ చేస్తున్న ఆవాజ్‌కమిటీ



**మర్రిపాడు, నవంబర్29ప్రభాతవార్త:** మర్రిపాడు మండల కేంద్రంలో 23వ ఆవాజ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆవాజ్ జిల్లా కమిటీ ఆదేశాల మేరకు మర్రిపాడు మండల ఆవాజ్‌కమిటీ సభ్యులు శుక్రవారం ప్రభుత్వ ఎస్సీ బాలికల హాస్టల్లోని 45మంది విద్యార్థినిలకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆవాజ్‌కమిటీ సభ్యులు మాట్లాడు తూ చదవుఉలో విద్యార్థినీలు మంచి ప్రతిభ కనబరచి మంచి పేరు తెచ్చుకోవాలని కోరారు. వసతిగృహంలోని వసతులు గురించి వార్డెన్ టి.సుకుమారి అడిగి తెలుసుకన్నారు. ఈకార్యక్రమంలో మర్రిపాడు ఆవాజ్‌కమిటీ ఉపాధ్యక్షుడు సయ్యద్ రహమతుల్లా, కమిటీ సభ్యులు సయ్యద్ కాలేషా, షేక్ మహబూబ్ సాహెబ్, షేక్‌కాలేషా, సయ్యద్ నాయబ్, సయ్యద్ ముస్తఫా, ఆవాజ్ కమిటీ అభిమానులు పాల్గొన్నారు.

## ఓపెన్ ఇంటర్, టెన్త్‌కు వెంటనే దరఖాస్తు చేసుకోండి



**వింజమూరు, నవంబర్29ప్రభాతవార్త:** ఓపెన్‌స్కూల్ విద్యావిధానం ద్వారా 10వ తరగతి, ఇంటర్మీడియట్ ఒకే సంవత్సరంలో పూర్తిచేసుకునేందుకు అభ్యర్థులు తాత్కాలిక అడ్మిషన్ 600రూపాయలు అపరాధ రుసుముతో నవంబర్ 30న దరఖాస్తు చేసుకోవాలని ఇన్‌ఫాంట్ జీసెస్ స్కూల్ కరస్పాండెంట్ ఎస్.ఐజాక్ తెలిపారు. ప్రభుత్వం ఓపెన్‌స్కూల్ విద్యనభ్య సించేవారికి చివరి అవకాశం కల్పించిందన్నారు. ఇదివరకే దరఖాస్తు చేసుకు న్నవారు ఒరిజినల్ సర్టిఫికేట్స్‌తో వెరిఫికేషన్ చేయించి ధృవీకరించాలన్నారు. ఓపెన్‌స్కూల్ విద్యావిధానం ద్వారా అన్ని ప్రభుత్వ ఉద్యోగాలకు అర్హులన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు , ఆశవాలంటీర్లు ఈ విద్యావిధానం ద్వారా ఒక్కసంవత్సరంలో టెన్త్, ఇంటర్ పూర్తిచేసుకోవచ్చన్నారు. ఒకే సంవత్సరంలో ఇంటర్ పూర్తిచేసుకొని అన్ని ఎంట్రన్స్ పరిక్షలు, రెగ్యులర్ డిగ్రీ చేయవచ్చన్నారు. సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడినవారు, ఆసక్తి ఉండి తగినంత విద్యార్హతలేదని బాధపడేవారికి ఇది సువర్ణావకాశమన్నారు. మరిన్ని వివరాలకు 9989005165నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

## పోలీస్‌స్టేషన్ తనిఖీ చేసిన డిఎస్‌పి



**సీతారామపురం నవంబర్ 29 ప్రభాతవార్త :** సీతారామపురంలోని పోలీస్‌స్టేషన్‌ను డిఎస్‌పి శ్రీదర్ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు.పలురికార్డులు పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతు మండలంలోని బెల్ట్ షాపులు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకు ంటామని అదే విధంగా మత్తుమందు అమ్మే వారిపైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈవిటీజింగ్ పై ప్రత్యే దృష్టి సారించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఉదయగిరి సిఐ వెంకటరమణ, సీతారామపురం ఎస్ఐ శివకృష్ణారెడ్డి మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉండవల్లి శ్రీదేవి, పిల్లి మానిక్యరరావులను కలిసిన టీడీపీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే



**కందుకూరు, నవంబర్ 29, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవి, లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మానిక్యరరావులను తాడేపల్లిలోని వారి కార్యా లయంలో వేర్వేరుగా శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసినట్లు నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశంపార్టీ అధికార త్రపనిధి గోచిపాతల మోషే ఒక ప్రకటనలో తెలిపారు. ఈసం దర్భంగా చైర్మన్‌లతో సంక్షేమ పథకాల గురించి చర్చించినట్లు మోషే మీడియాకు తెలియజేశారు. చైర్మన్‌లను కలిసిన వారిలో ఉలవపాడు మండలం తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి గడ్డం నవీన్, బిర్లా గ్రూప్ ఆఫ్ బిజినెస్ అధినేత సాయి కృష్ణ నాయుడు, రావినూతల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా శివపార్వతుల కళ్యాణం



**కందుకూరు, నవంబర్ 29, ప్రభాతవార్త :** కార్తీక మాసం సందర్భంగా శుక్రవారం పట్టణంలోని పెద్ద బజార్ నందు ఉన్న శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ఆలయ ప్రెసిడెంట్ కోట వెంకట నరసింహం, ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో వైభవంగా శివపార్వతుల కళ్యాణం నిర్వహించారు. ఆలయ అర్చకులు రాజా స్వామి ఉదయం నగరేశ్వరస్వామికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, అన్నాభిషేకం నిర్వహించారు. అనంతరం వేద పండితులచే శివపార్వతుల కళ్యాణం కన్నుల పండుగగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణం శివనామస్మరణతో మార్మోగింది. ఈ సందర్భంగా రాజా స్వామి మాట్లాడుతూ కార్తీక మాసంలో శివ పార్వతుల కళ్యాణం వీక్షించడం ఎంతో అదృష్టమని, శివపార్వతుల అనుగ్రహం అందరికి ఉండాలని రాజాస్వామి ఆకాంక్షించారు. కళ్యాణానికి విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలు, కార్తీక మాస వనభోజనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఫిర్యాదు దారుల పట్ల మర్యాదగా మెలగండి



**– ఉదయగిరి పోలీసు స్టేషన్‌ను తనిఖీ చేసిన డీఎస్పీ శ్రీధర్**

**ఉదయగిరి, నవంబర్ 29, ప్రభాతవార్త :** గుడి లాంటిది పోలీసు స్టేషన్ అని ప్రజలు భావిస్తారని ఎవరికైనా ఇబ్బంది కలిగి ఫిర్యాదు చేయుటకు వచ్చిన ఫిర్యాదు దారుల పట్ల మర్యాదగా మెలగాలని కావలి డీఎస్పీ శ్రీధర్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం ఆయన ఉదయగిరి పోలీసు స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేశారు. సిబ్బంది చేత కవాతు నిర్వహించారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ పోలీసులంటే ప్రజలకు అభద్రతాభావం ఉండకూడదన్నారు. సంఘంలో గౌరవంగా ఉండే రీతిలో పోలీసులు మసులుకోవాలని తెలిపారు. పెండింగ్ కేసులు ఉంటే త్వరితగతిన కేసులు పరిష్కరింపచేయాలన్నారు. పోలీసు స్టేషన్ ఆవరణాన్ని మొత్తం క్షుణ్ణంగా పరిశీలించి పోలీసులకు తగు సూచనలు సలహాలు ఇచ్చారు. ఎంతటి వారైనా నేరం చేసే ఉపేక్షించేది లేదని ఆయన అన్నారు.అనంతరం రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్త పరిచారు. సిబ్బంది ఖచ్చితంగా సమయపాలన పాటించాలని విధి నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా మసులుకోవాలని ఆయన సిబ్బందికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఉదయగిరి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వెంకటరావు, సీతారాంపురం, ఉదయగిరి దుత్తలూరు, వరికుంటపాడు ఎస్సైలు శివకృష్ణారెడ్డి, ఇంద్రసేనారెడ్డి, శీనయ్య, ఆదిలక్ష్మి, రఘునాథ్‌లతో పాటు ఆ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆయుర్వేద ఉచిత మెడికల్ క్యాంపు



**బిట్రగుంట, నవంబర్ 29, ప్రభాతవార్త:** బోగోలు మండలం చెంచులక్ష్మీపురం గ్రామంలో శుక్రవారం ఉచిత ఆయుర్వేద మెడికల్ క్యాంపు ను నిర్వహిఒంచారు. దేశ్ కా ప్రకృతి పరీక్ష కార్యక్రమంలో బాగంగా నిర్వహించిన ఈ వైద్య శిబిరం లో సీజనల్ వ్యాధులు పై రోగులకు అవగాహన కల్పించి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణి చేశారు. ప్రతి ఒక్కరు నవంబరు 26 నుండి నెల రోజులు పాటు నిర్వహించే ఈ ప్రత్యేక శిబిరాలలో ప్రకృతి యాప్ లో నమోదు చేసుకోవాలి అని సూచించారు. వైద్య శిబిరం లో 150 మందికి పైగా రోగులను పరీక్షంచారు. ఈ వైద్య శిబిరం లో వైద్యులు డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ మౌలాలి, డాక్టర్ విజయకుమారి సిబ్బంది పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శి, డిజిటల్ అసిస్టెంట్‌లపై ఫిర్యాదు



**అనుమసముద్రంపేట, నవంబర్29 ప్రభాతవార్త:** ఏఎస్‌పేట మండలం చౌటభీమవరం సచివాలయంలో వెటర్నరీ అసిస్టెంగా పనిచేస్తున్న దేవకుమార్ పంచాయతీ కార్యదర్శి, డిజిటల్ అసిస్టెంట్‌ల పై స్థానిక ఎంపిడిఒ ప్రసన్నకుమారికి శుక్రవారం ఫిర్యాదు చేశారు. పంచాయతీ కార్యదర్శి , డిజిటల్ అసిస్టెంట్‌లు కలిసి తనకు ఈనెల జీతం రాకుండా చేయడానికి బిల్లు ప్రభుత్వానికి పంపలేదన్నారు. దాంతో దేవకుమార్ కారణం చెప్పమని పంచాయతీ కార్యదర్శిని అడిగితే నిర్లక్ష్యంగా సమాధానం చెప్పాడన్నారు. నెలరోజులపాటు పనిచేసి వచ్చే జీతంతో కుటుంబాన్ని పోషించాల్సి ఉంటుందని ఉద్దేశపూర్వకంగా నే పంచాయతీ కార్యదర్శి, డిజిటల్ అసిస్టెంట్‌లు కలిసి తనను మానసిక క్షోభకు గురిచేసి కించపరిచి మాటాల్డఇ ఇబ్బందులకు చేస్తున్నారని దేవకుమార్ ఆరోపించారు. నువ్వు ఏంచేస్తావో చేసుకో, నీ ఇష్టం వచ్చినచోట చెప్పుకో అని డిజిటల్ అసిస్టెంట్ ఇష్టప్రకారం మాట్లాడాడని దీనిపై ఉన్నతాధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని కోరారు. విచారించి న్యాయం చేస్తామని ఎంపిడిఒ ప్రసన్నకుమారి తెలిపారు.

## మానసిక దివ్యాంగులకు అన్నదానం



**కావలిరూరల్, నవంబర్29 ప్రభాతవార్త:** నెల్లూరుపట్టణ నివాసులు మరియు సంయుక్తసేవాసంస్థ గౌరవసభ్యులైన కె.శ్రీనివాసరావు, లలిత దంపతుల కుమారుడు జై సాయిరామ్ భావన్ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం కావలిపట్టణంలోని భవిత కేంద్రంనందు ఉన్న మానసిక దివ్యాంగులకు సంయుక్తసేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్రద్వారా చికెన్‌బిర్యాని ఏర్పాటుచేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు మమత, లక్ష్మిలు మాట్లాడారు. తమ పాఠశాలలో ఉంటున్న మానసిక దివ్యాంగులకు అన్నదానం చేసిన కె.శ్రీనివాసరావు, లలిత దంపతులకు ధన్యవాదాలు తెలియచేశారు. ఆటోడ్రైవర్‌గా ఉంటూ నిత్యం సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్రను అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర, అభ్యుదయ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు పఠాన్ ఖాదర్‌బాష, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు రుచికరమైన భోజనాన్ని అందించాలి



**కావలిరూరల్, నవంబర్29 ప్రభాతవార్త :** విద్యార్థులకు రుచికరమైన భోజనాన్ని అందించాలని కావలి మండల విద్యాశాఖ అధికారి బండి గోవిందయ్య పాఠశాల ఉపాధ్యాయులను కోరారు. కావలి పట్టణంలోని 16వ వార్డు రంగనాధపురం మున్సిపల్ ప్రాథమికపాఠశాలను కావలి మండల విద్యాశాఖ అధికారి బండి గోవిందయ్య శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. విద్యార్థులు వర్క్‌బుక్స్, సామర్థ్యాలను పరిశీలించి ఉపాధ్యాయులను తగు సూచనలు, సలహాలు తెలియచేయడం జరిగింది. నిర్మాణంలో ఉన్న పాఠశాల భవనాలను పరిశీలించడం జరిగింది. మధ్యాహ్నభోజన నిర్వాహకులతో మాట్లాడి వారికి రుచి, శుచిగా ఆహారపదార్థాలను అందిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న రామిశెట్టి వేణుకి కాపునేతలు దాతృత్వం



**కావలి, నవంబర్29 ప్రభాతవార్త :** కావలి మున్సిపాలిటి పరిధిలోని ముసునూరులో నివసిస్తున్న రామిశెట్టి వేణు అనారోగ్యంతో బాధపడుతున్నాడన్న విషయం తెలుసుకుని కావలి రంగా విగ్రహకమిటీ సభ్యులు నిత్యావసర సరుకులు అందచేసి దాతృత్వం ప్రకటించారు. శుక్రవారం ఆయన నివాసానికి వెళ్లి రెండునెలలకు సరిపడా బియ్యం బస్తాలను, నిత్యావసర వస్తువులను, కూరగాయలను అందచేసి ఆదుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీసభ్యులు దేవరకొండ శ్రీనివాసులు, ఆలా శ్రీనివాసులు, పసుపులేటి బాబురావు, వై.ప్రభాకర్, కనకకిరీటి రామకృష్ణ, పార్థసారధి, హరి, చంటి, తదితరులు పాల్గొన్నారు. వంగవీటి రంగా విగ్రహదాతలు చేస్తున్న సేవాకార్యక్రమాలను అందరూ ప్రశంసించారు.

## మన్నంగిదిన్నెలో అక్రమమద్యం విక్రయంపై దాడులు

**కావలి, నవంబర్29 ప్రభాతవార్త :** కావలి రూరల్ మండలం మన్నంగిదిన్నె గ్రామంలో చట్టవిరుద్ధంగా మద్యంబాటిళ్లను విక్రయిస్తున్నవారిపై కావలి ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్‌పెక్టర్ యస్.శ్రీనివాసులు, పోలీసుసిబ్బంది శుక్రవారం ఆకస్మికదాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో అనుపల్లి వెంకమ్మవద్ద ఉన్న 11 మద్యంసీసాలను స్వాధీనపరచుకుని ఆమెను అదుపులోకి తీసుకున్నారు. ఈ దాడుల్లో పిఅండ్‌ఈయస్‌ఐ యం.దేవిక, పోలీసుసిబ్బంది పాల్గొన్నారు.

## ముందు రోజు పెన్షన్లు పంపిణీ



**విడవలూరు, నవంబర్ 29 ప్రభాత వార్త :** పెన్షన్ దారులకు ఒకరోజు ముందుగానే రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్లను పంపిణీ చేయాలని నిర్ణయించింది. మండలంలో పెన్షన్ దారులకు పెన్షన్లు పంపిణీ చేయడం జరుగుతుందని ఎంపీడీవో నగేష్ కుమారి తెలిపారు. శనివారం పెన్షన్లు పొందిన వారికి డిసెంబర్ 2న ఇవ్వడం జరుగుతుంది. గత నెల పెన్షన్ పొందని వారికి ఈ నెలతో కలిపి రెండు నెలల పెన్షన్ అందిస్తాం వృద్ధాప్య పింఛనుదారు ఎవరైనా మరణించినట్లయితే భర్త లేక భార్యకు పెన్షన్ తదుపరి నెల నుండి అందేలా రాష్ట్ర ప్రభుత్వం వెసులుబాటు కల్పించిందని తెలియజేశారు. అయితే సంబంధిత వివరాలు ప్రతి నెల 15వ తేది లోపు సచివాలయము నందు తెలియపరచాలి లేని యెడల ఆనాటికి రెండవ నెల నుండి పెన్షన్ మంజూరు అవుతుంది ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పేరెంట్స్ కమిటీ సమావేశాలు ఆహ్లాదకరమైన వాతావరణంలో



**కోవూరు నవంబర్29 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో డిసెంబర్ నెల ఏడో తేదీ నిర్వహించనున్న పేరెంట్స్ టీచర్స్ కమిటీ సమావేశాలు ఆహ్లాదకరమైన వాతావరణం లో. నిర్వహి ఒచేలా. ప్రత్యేక. చర్యలుతీసుకోవాలని. మండల విద్యా శాఖ అధికారి రహీం తెలిపారు. కోవూరు లోని జేబీఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో. శుక్రవారం మండలంలోని అన్ని పాఠశాల లకు సంబంధించిన ప్రధానోపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. తల్లిదండ్రులకు ఆటల పోటీలు నిర్వహించి వారికి బహుమతులు కూడా అందజేయాలన్నారు. అదేవిధంగా ఒక పక్కా ప్రణాళికతో ఈ సమావేశాలను. నిర్వహించాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ముఖ్యంగా పాఠశాల పరిసరాలను ఒక పండుగ వాతావరణంలో ఉండేలా దృష్టి పెట్టాలన్నారు. వచ్చిన తల్లిదండ్రులకు భోజనం కూడా ఏర్పాటు చేసేలా చూడాలన్నారు గతంలో పాఠశాలలో చదివి ప్రస్తుతం ఉన్నత స్థానంలో ఉన్న వారిని ,విదేశాల్లో ఉన్న వారిని గుర్తించి వారి సహకారంతో పాఠశాలను అభివృద్ధి పథంలో పయనింపజేశాల చొరవ తీసుకోవాలన్నారు. గ్రామాల్లోని దాతల సహకారం కూడా పాఠశాల అభివృద్ధికి తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన ప్రధానోపాధ్యాయులకు సూచించారు

## కౌలు రైతులు కూడా ఈ పంట నమోదు చేసుకోవాలి



**కోవూరు నవంబర్ 29 ప్రభాతవార్త :** వ్యవసాయం సాగు చేసే కౌలు రైతులు కూడా ఈ పంట నమోదు చేసుకోవాలని సహాయ వ్యవసాయ సంచాలకులు సుజాత తెలిపారు. కోవూరు మండలం లేగుంటపాడు గ్రామంలో శుక్రవారం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా రైతులకు కొన్ని విషయాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కౌలు రైతులు ఈ పంటలో నమోదు చేసుకుంటే పకృతి వైపరీత్యాల వలన పంట నష్టం. జరిగితే నష్టపరిహారం పొందేందుకు అవకాశం ఉంటుందన్నారు కార్డులు లేని కౌలు రైతులు తప్పనిసరిగా సంబంధిత గ్రామ రెవెన్యూ అధికారి దగ్గర నుంచి వివరాలు ఇచ్చి కార్డులు పొందాలన్నారు . పైరుకు తెగులు నివారణలో రసాయనిక మందులు వాడకం తగ్గించి వేప నూనె వేప గింజలు వంటివి ముందుగానేవాడుకోవాలని ఈ సందర్భంగా రైతులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాధికారిని ఇందిరావతి. మత్స్య శాఖ సహాయకులు కోటేశ్వరి గ్రామవ్యవసాయ సహాయకులు వంశీ రైతులు ఉన్నారు

## కె.వి ఫీడర్ కు కొత్త బ్రేకర్ ఏర్పాటు సంతోషం వ్యక్తం చేస్తున్న రైతాంగం



కోవూరు నవంబర్ 29 ప్రభాతవార్త : కోవూరు మండలం జమ్మి పాలెం గ్రామానికి సంబంధించిన ఫీడర్ బ్రేకర్. గత సంవత్సరం కాలంగా రైతులను ఇబ్బంది . కి.గురిచేస్తుంది. ఈ నేపథ్యంలో ట్రాన్స్కో శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. మరమ్మత్తులకు. గురైన బ్రేకర్ స్థానంలో. శుక్రవారం రాత్రి కొత్త బ్రేకర్ ను జెమ్మిపాలెం . ఫీడర్ కు అమర్చేలా ట్రాన్స్కో అధికారులు చర్యలు తీసుకున్నారు. ఈ బ్రేకర్ ఏర్పాటుకు సుమారు 3 లక్షల రూపాయలు ఖర్చు అయిందని ఈ కార్యక్రమం అంతా ప్రొడక్షన్ డిప్యూటీ. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పవన్ కుమార్. ఆపరేషన్ డిప్యూటీ . ఎగ్జిక్యూటివ్. ఇంజనీర్ కె మధుసూదన్ రెడ్డి పర్యవేక్షణలో ప్రొటెక్షన్ ఏఈ . సుబ్రహ్మణ్యం ఆపరేషన్ ఏఈ కె రమేష్ బాబు మరియు సిబ్బంది ఆధ్వర్యంలో జరిగింది

## 3న ములుపు, సొన్ననాల గుంటలు వేలంపాట

**విడవలూరు, నవంబర్ 29, ప్రభాతవార్త:** మండలం దండిగుంట గ్రామపంచాయతీ ఆధీనంలోని మూలపు గుంట ,స్నానాలగుంటలకు 1434 ఫసలి లో భాగంగా బహిరంగవేలం తేదీ డిసెంబర్ 3న మధ్యాహ్నం 2 గంటలకు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద జరుగును. వేలం పాటలో పాల్గొన దలచిన వారు 1000 రూపాయలు దరావత్తు చెల్లించి పాల్గొనవచ్చు అని దండిగుంట గ్రామ పంచాయతీ కార్యదర్శి ఓ.సుమంత్ ఒక ప్రకటనలో తెలిపారు.

## అనాధకు అంత్యక్రియలు నిర్వహించిన "అభయం"

**కావలి, నవంబర్29 ప్రభాతవార్త :** అనాధకు కావలి "అభయం" స్వచ్ఛంద సేవాసంస్థ ఛైర్మన్ యిలీంద్ర వెంకటేశ్వర్లు (ఇవిఎస్) ఆధ్వర్యంలో వారి సేవకులు శుక్రవారం అంత్యక్రియలు నిర్వహించారు. కావలి రుద్రకోట సమీపంలో బైపాస్‌రోడ్డులో రూరల్ ఎస్ఐ బాజీరావు బిక్షాటనచేసుకునే వ్యక్తి చనిపోయాడని అభయంకు సమాచారమిచ్చారు. వెంటనే అభయం సేవకులు యిలీంద్ర వంశీకృష్ణ, బాషా, సాయిలు అక్కడికి వెళ్లి అనాధకు గౌరవమర్యాదలతో అంత్యక్రియలు నిర్వహించి పట్టణప్రజల ప్రశంసలు అందుకు న్నారు. అభయం ఇవిఎస్ చేస్తున్న సేవలను వివిధ రంగాల్లోని ప్రముఖులు, ప్రజలు ప్రత్యేకంగా అభినం దించారు.

## గ్రామ దేవత శ్రీ రాపూరమ్మకు ప్రత్యేక పూజలు



**రాపూరు, నవంబరు29 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన రాపూరు గ్రామ దేవత శ్రీ రాపూరమ్మ తల్లికి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తిక మాసంలో చివరి శుక్రవారం కావడంతో ఉదయం అమ్మవారికి అభిషేకం, పూలాంగి సేవ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం అమ్మవారికి ప్రత్యేక పూజలు, భజనలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు గ్రామ దేవత రాపూరమ్మ తల్లిని దర్శించుకోని పూజలు నిర్వహించారు.

## కండలేరులో 52.895 టీయంసీల నిటిమట్టం



**కండలేరుడ్యాం(రాపూరు), నవంబరు29 ప్రభాతవార్త :** మండలంలోని కండలేరు జలాశయంలో శుక్రవారం ఉదయానికి 52.895 టీయంసీల నిటిమట్టం నమొదు అయినట్లు కండలేరు ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు. ఇందులో సోమశిల. కండలేరు వరద కాలువ ద్వారా 4400 క్యూసెక్కులు ఇన్‌ఫ్లోగా జలాశయంలోకి వస్తుండగా అవుట్‌ఫ్లోగా జలాశయం హెడ్ రెగ్యులేటర్ నుండి 1660 క్యూసెక్కులు, లో లెవల్ స్లూయిస్ ద్వారా 60 క్యూసెక్కులు, హైలెవల్ కెనాల్ ద్వారా 150 క్యూసెక్కులు చొప్పున మొత్తం 1870 క్యూసెక్కుల నీరు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు.

## నేడు ఫించన్‌ల పంపిణీ



**రాపూరు, నవంబరు29 ప్రభాతవార్త :** మండలంలో డిసెంబర్ నెలకు సంబందించిన ఫించన్‌లను శనివారమే పంపిణీ చేయనున్నట్లు రాపూరు మండల అభివృద్ధి అధికారిణి మారెళ్ళ భవాని తెలిపారు. డిసెంబర్ 1వ తేది ఆదివారం వస్తున్నందున రాష్ట ప్రభుత్వం ఒక రోజు ముందుగానే ఫించన్‌లు పంపిణీ చేయాలని నిర్ణయించడంతో, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ ఫించన్‌ల పంపిణీ 30వ తేదే చేస్తున్నట్లు ఆమె తెలిపారు. మండలంలో 6501 మందికి రూ.2,73,21,500లు పంపిణీ చేయనున్నట్లు యంపీడీఓ చెప్పారు. ఉదయం 6 గంటల నుండి గ్రామ సచివాలయాల సిబ్బంది, ఫించన్ దారులకు వారి ఇళ్లవద్దనే ఫించన్‌లు పంపిణీ చేయడం జరుగుతుందని, ప్రతిఒక్కరు ఇళ్ల వద్దనే వుండి ఫించన్‌లుతీసుకోవాలన్నారు. సాయంత్రానికి 99 శాతం మందికి ఫించన్‌లు పంపిణీ చేయడం లక్ష్యమన్నారు. అలాగే మండలంలో జరుగుతన్న వివిద సర్వేలను వేగవంతంగా నిరహించాలని సచివాలయం సిబ్బందిని కోరారు. ప్రజలు సైతం ఈ సర్వేలో పాల్గోనాలని కోరారు. ప్రజలు సైతం ఈ సర్వేలకు సహకరించాలన్నారు. రాబోయే రెండు రోజులలో భారీ వర్షాలు వున్నందున సచివాలయం సిబ్బందికి సెలవులు ఇవ్వడం కుదరదని ఆమె తెలిపారు.

## 1న శివాలయంలో సామూహిక పూజలు

**కలువాయి నవంబర్ 29 ప్రభాతవార్త :** మండలకేంద్రమైన కలువాయిలోని శ్రీరాజరాజేశ్వరీ సమేత నీలకంటేశ్వరస్వామి దేవస్థానం లో ఆదివారం కార్తీకమాస సామూహిక పూజా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు, అర్చకులు నరసింహారావు, శివభక్త మండలి సభ్యులు తెలిపారు. కార్తీకమాసాన్ని పురస్కరించుకొని ఉదయం 9 గంటలకు ప్రత్యేక జలాలతో మృత్తికా శివలింగానికి అభిషేకాలు, అమ్మవారికి అభిషేకంతోపాటు ఖడ్గమాల పూజా కార్యక్రమానలు విశేషంగా నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. భక్తులకు అన్ని రకాల పూజా సామాగ్రిలను శివభక్తి మండల సభ్యులు ఆద్వర్యంలో నిర్వహించనున్నామన్నారు. అనంతరం భక్తులకు తీర్ధ ప్రసాద వితరణ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గత 12 సంవత్సరాల నుండి ఆలయ నిర్వాహకులతో కలిసి శివభక్తి మండలి ఆద్వర్యంలో స్వామి వారికి అంగరంగ వైభవంగా సామూహిక పూజ కార్యక్రమాలతోపాటు గ్రామోత్సవాలు వేలాది మందికి అన్న ప్రసాద వితరణ భక్తులకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.

## ఈ పంట నమోదు పై విఏఏ లకు శిక్షణ ఏవో వెంకట కృష్ణయ్య



**విడవలూరు, నవంబర్ 29, ప్రభాతవార్త :** మండలంలో రైతులు ప్రతి సెంటుకు ఈ పంట నమోదు చేయించాలని మండల విఏఏల శిక్షణ కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి వెంకట కృష్ణయ్య ఆధ్వర్యంలో నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 11 మంది విఏఏలు ఈ పంట గురించి అవగాహన కల్పిస్తూ ప్రభుత్వం నుండి వచ్చే వివిధ పథకాలను గుర్తుచేయాలని సూచించారు. రైతులు స్వచ్ఛందంగా ఈ పంట నమోదు చేసుకుంటే పంట నష్టం కలిగినప్పుడు ప్రభుత్వం నుండి నష్టపరిహారం అందించడం జరుగుతుంది. ఈ పథకాన్ని రైతులందరూ వినియోగించుకునే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు.

## ఎమ్మెల్యే సహకారంతో ఐదు నెలల్లో 10 కోట్లతో అభివృద్ధి



**బిట్రగుంట, నవంబర్ 29, ప్రభాతవార్త:** కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి సహకారంతో ఎన్నికైన ఐదు నెలల్లోనే ఇచ్చిన మాట ప్రకారం సుమారు పది కోట్ల రూపాయలతో మండలంలో వివిధ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేశారని మండల టిడిపి అధ్యక్షుడు మాలెపాటి నాగేశ్వరరావు చెప్పారు. మండల టిడిపి కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గడిచిన ఐదు నెలల్లో ఎన్నడూ లేని విధంగా సుమారు పది కోట్ల రూపాయలు పైగా వివిధ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేశారని తెలిపారు. మండలంలో రెండున్నర కోట్ల రూపాయలతో సిమెంటు రోడ్లు, 50 కోగులాలకు ఒక కోటి 15 లక్షలు, సి ఆర్ పాలెం పంచాయతీలో సముద్రం కోత కు గురి అవుతుంటే దాని శాశ్వత పరిష్కారానికి రెండు కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేశారన్నారు. అలాగే కొండ బిట్రగుంట లో దేవస్థానంమెట్ల నిర్మాణానికి 30 లక్షల రూపాయలు నిధులు కేటాయించారన్నారు. నియోజకవర్గ రైతాంగానికి వరప్రసాదమైన కావలి కాలువ అభివృద్ధికి 3.84 కోట్లు మంజూరు చేశారన్నారు. కావలి కాలువకు 900 క్యూసెక్కులు సాగు నీరు అందాల్సి ఉండగా కేవలం 450 క్యూసెక్కులు మాత్రమే వస్తుండడంతో రైతుల శ్రేయస్సు కోసం పూడికతీత పనులకు నిధులు కేటాయించినందుకు రైతుల తరుపున మండల పార్టీ ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు ఇంకా ఎఫ్ డి ఆర్ పనులకు 4.84 కోట్లు మంజూరు చేశారన్నారు. అంతేకాకుండా కొండ బిట్రగుంటలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థాన ప్రకారానికి రెండు కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో ముంగమూరు –జడగోగుల రోడ్డు, ముంగమూరు – సాంబిశివపురం రోడ్లు అద్వాన స్థితిలో ఉంటే వాటి స్థాణంలో మరమ్మతులు చేపట్టడం జరుగుతంది అని పేర్కొన్నారు. గత టీడీపీ ప్రభుత్వం హయాంలో మంజూరు అయిన తాగునీటి పైలెట్ ప్రాజెక్ట్లు రానున్న వేసవి లోగా పూర్తి చేసి తాగునీటి యెద్దడి తీర్చేందుకు, ఎమ్మెల్యే పట్టుదలతో ఉన్నారని చెప్పారు. విలేకరుల సమావేశంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఎల్.ఎసుదీర్ బాబు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు పి.సుధాకర్ యాదవ్, పార్టీ నేతలు ఎల్.మాధవరావు కాంద్రా రఘురామా నాయుడు, ఎన్నబత్తిన వెంకటేశ్వర్లు, బడుగు వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## శివాలయంలో రుద్రాబిషేక పూజలు



**కోవూరు, నవంబరు29 ప్రభాతవార్త :** కోవూరు లోని గాంధీ పార్క్ సెంటర్‌లో వెలసి వున్న శ్రీ కామాక్షీ సమేత మల్లిఖార్జున స్వామి దేవస్థానంలో కార్తీక ఆఖరి శుక్రవారం సందర్భంగా స్వామి వారికి ప్రాత:కాలమునే ఆలయ ప్రధానార్చకులు విశ్వనాథం సుబ్బరామయ్య ఆధ్వర్యంలో మహాన్యాసక పూర్వక పూజలను సాంప్రదాయ బద్దంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అత్యంత సుందరంగా అలంకరించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఉభయకర్తల ఆధ్వర్యంలో భారీ స్థాయిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉభయకర్తలతో పాటు, ఆలయ ఇఓ క్రిష్ణప్రసాద్ వున్నారు.

## నేడు ఫించన్‌లు పంపిణీ



**కోవూరు, నవంబరు29 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని గ్రామ సచివాలయాల పరిధిలో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం డిసెంబర్ నెల ఫించన్‌లను నవంబరు 30వ తేది శనివారం పంపిణీ చేసేలా సంబందింత సచివాలయం ఉద్యోగులు చర్యలు తీసుకోవాలని యంపీడీఓ శ్రీహరి తెలిపారు. కోవూరులోని యంపీడీఓ కార్యలయంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఫించన్ పంపిణీని పారదర్శకంగా నిర్వహించేలా తగు చోరవ తీసుకోవాలన్నారు. ప్రభుత్వం నుండి వచ్చిన తాజా ఆదేశాల ప్రకారం ఫించన్‌దారుడు మరణిస్తే మరుసటి నెలలో భార్యకు వితంతు ఫించన్ మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. నవంబర్ 1వ తేది నుండి ఈ ఆదేశాలు రావడం జరిగిందన్నారు. మరణించిన ఫించన్ దారుని డెత్ సర్టిఫికేట్, బార్య ఆధార్, ఫోన్ నెంబర్ వివరాలను సంబందిత గ్రామ సచివాలయంలో ఆందజేయాలన్నారు. అర్హతలను పరిశీలించి ప్రభుత్వం నుండి ఆదేశాలు రాగానే వితంతు ఫించన్‌ను ఆందజేయడం జరుగుతుందన్నారు. ఈ ప్రక్రియ నిరంతరం కోనసాగుతుందని దీనిపై సచివాలయం కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్‌లు శ్రద్ధ వహించి అర్హులు నష్టపోకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

## హక్కుల కోసమే అవాజ్



**కోవూరు, నవంబరు29 ప్రభాతవార్త :** అవాజ్ అవిర్భవించి 20 సంవత్సరాలు పూర్తి చేసుకోని 21వ సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా శుక్రవారం కోవూరు మండల అవాజ్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రొట్టేలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ రషీద్ మాట్లాడుతూ మైనారిటీలలో వున్న సమస్యలను గుర్తించి వాటిపై పోరాటం చేయడంలో అవాజ్ ముందుంటుందన్నారు. ఆదే విదంగా వారి హక్కుల కోసం అవాజ్ పోరాటం చేస్తుందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు దుల్హన్ పథకం ఇంత వరకు అమలు చేయడంలేదన్నారు. ఒక అరు నెలల నుండి ఈమామ్‌లకు, మౌజర్లకు జీతాలు చెల్లించడం లేదన్నారు. ప్రభుత్వం వీటిని త్వరగా విడుదల చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అవాజ్ కమిటీ ఆధ్యక్ష కార్యదర్శులు, షేక్ ఖాన్‌భాషా, సర్దార్ అహమద్, సభ్యులు షేక్ బాబు, ఆఫ్రోజ్, హుమయాన్, మాభాషా, జిల్లా కార్యదర్శి శేషయ్య, బుజ్జయ్య, తదితరులున్నారు.

## సమావేశాలు విజయవంతం చేయాలి



**కోవూరు, నవంబరు29 ప్రభాతవార్త :** కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో శుక్రవారం పేరంట్స్, టీచర్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు ఝూన్సీరాణీ మాట్లాడుతూ డిసెంబర్ నెల 7వ తేది పాఠశాలలో నిర్వహించే పేరంట్స్, టీచర్ కమిటీ సమావేశాలను పూర్తి స్థాయిలో విజయవంతం చేసేలా తగు చోరవ తీసుకోవాలని ఈ సందర్భంగా ఆమె పేర్కోన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేరంట్స్ కమిటీ ఈ సమావేశాలు, పూర్తి స్థాయిలో విజయవంతం చేసేందుకు తమ వంతు పాత్ర వహించాలన్నారు. పాఠశాలలో చదివి ప్రస్తుతం విదేశాలలో ఉన్నత స్థాయిలో వున్న విద్యార్థులను గుర్తించి వారి సహకారంతో పాఠశాల అభివృద్ధికి బాటలు వేసేలా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఆదే విదంగా పాఠశాల పరిధిలో వున్న దాత సహకారంతో పాఠశాల అభివృద్ధికి తగు చర్యలు తీసుకునేలా దృష్టి పెడతామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ ఛైర్మన్, సభ్యులతో పాటు ఉపాధ్యాయులు పాల్గోన్నారు.

## రైతులు సి క్రాప్ నమోదు తప్పనిసరి



**బిట్రగుంట, నవంబర్ 29, ప్రభాతవార్త:** బోగోలు మండలంలోని రైతులందరూ తాము సాగు చేసిన వరి, వేరుశనగ పంటలకు తప్పనసరిగా ఆయా గ్రామ సచివాలయాల్లో వ్యవసాయ సహాయకుల వద్ద సి క్రాప్ నమోదు చేయించుకోఆలని కావలి వ్యవసాయ సహాయ సంచాలకులు సిహెచ్ నాగరాజు తెలిపారు వేరుశనగ పంటకు డిసెంబర్ 15 లోగా ,వరి పంటకు డిసెంబర్ 31 లోగా ఈకేవైసీ చేయించుకోవాలని ఆయన కోరారు. మండలంలోని జక్కేపల్లి గూడురు గ్రామ సచివాలయ పరిధిలో శుక్రవారం పొలంబడి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు తమ పంటను సీ క్రాప్ లో నమోదు చేసుకుంటే పంట విక్రయంతో పాటు గిట్టుబాటు ధర, ప్రకృతి వైపరీత్యాలు వల్ల జరిగే పంట నష్టాన్ని పొందవచ్చు అన్నారు. ప్రస్తుతం వరి నాటు సమయంలో తీసుకోవాల్సిన సస్య రక్షణ గురించి, అంత చీడపీడాల గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి, ఎస్ విజయలక్ష్మి, గ్రామ వ్యవసాయ సహాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

## మెప్మా అర్బన్ మార్కెట్‌ను సద్వినియోగం చేసుకోండి

### చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా




**బుచ్చి నవంబర్ 29 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయితీలోని బెజవాడ గోపాల్‌రెడ్డి పార్కులో పొదుపు మహిళలు నిర్వహించనటువంటి మోప్మా అర్బన్ మార్కెట్‌ను మున్సిపల్ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ సందర్శించారు. అనంతరం చైర్‌పర్సన్ మాట్లాడుతు మెప్మా ద్వారా చేపట్టిన ఈ అర్బన్ మార్కెట్ సంఘం సభ్యులు వాళ్ళు సొంతంగా తయారు చేసిన వస్తువులు అన్నీ కూడా ఈ అర్బన్ మార్కెట్‌లో దొరుకుతాయని బయట వస్తువులు పలికే రేటు కంటే ఇక్కడ తక్కువ ధరకు లభిస్తాయని అన్నారు. బుచ్చిరెడ్డిపాళెంలో ఉన్నటువంటి అన్ని గ్రూప్‌లు కూడా తాము తయారు చేసినటువంటి వస్తువులు గాని, తినుబండారాలు గాని, బట్టలుగాని, ఈమెప్మా అర్బన్ మార్కెట్లో ఉంచాలని, ఈ అర్బన్ మార్కెట్‌ను ప్రతి నెల బుచ్చిరెడ్డిపాళెంలోని నిర్వహించాలని సూచించారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు పుట్టా లక్ష్మీకాంతమ్మ, తాళ్ల వైష్ణవి, బిట్రగుంట ప్రమీలమ్మ, పొదుపు సిఓ నర్మద, పొదుపు మహిళలు పాల్గొన్నారు.

## డిబియస్ కళాశాలలో రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలు ఏర్పాటు



**కావలిరూరల్, నవంబర్29 ప్రభాతవార్త** డిసెంబరు 21వ తేదీన కావలిలోని డిబియస్ ఇంజనీరింగ్ కళాశాలలో రెండవ రాష్ట్రస్థాయి మినీసబ్‌జూనియర్ (యు–12) బాల, బాలికల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీనివాసరావు శుక్రవారం తెలియచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఉమ్మడి 13జిల్లాల నుండి బాల, బాలికలు ఈ పోటీల్లో పాల్గొంటారని తెలియచేశారు. ఈ పోటీలు ఆంధ్రప్రదేశ్ రగ్బీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలియచేశారు. వివిధ జిల్లాలనుంచి వచ్చే క్రీడాకారులకు డిబియస్ ఇంజనీరింగ్ కళాశాలలో భోజనం మరియు వసతి కల్పిస్తున్నట్లు తెలియచేశారు. పోటీలు లీగ్‌కమ్ నాకౌట్ పద్ధతిన నిర్వహిస్తున్నట్లు తెలియచేశారు. విజేతలకు కప్పులతోపాటు ప్రతిభ, ప్రశంసాపత్రాలను అందచేయడం జరుగుతుందని తెలియచేశారు. రగ్బీ క్రీడలను విస్తృతం చేయడంకోసం కావలిలో పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలియచేశారు. ఈ పోటీల నిర్వహణకు కావలిసిన ఏర్పాట్లన్నీ డిబియస్ ఇంజనీరింగ్ కళాశాల కరస్పాడెంట్ దామిశెట్టి సుధీర్‌నాయుడు పర్యవేక్షణలో జరుగుతాయని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో డిబియస్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పివి రావు, కాళాశాల ఏఒ జి రమేష్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్ తీవ్రతపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి ఎమ్మెల్యే



**కావలి, నవంబర్29 ప్రభాతవార్త** తుఫాన్ తీవ్రత పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉంటూ అవగాహన కలిగిఉండాలని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడారు. తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో ఈ నెల 29, 30 తేదీల్లో ప్రజలు అమ్రత్తంగా ఉండాలని ఆయన కోరారు. కావలి నియోజకవర్గంలో ప్రజలందరూ జాగ్రత్తలు పాటించాలన్నారు. తుఫాన్ సమ యంలో తీవ్రమైన పెనుగాలులు, పిడుగులపడే ప్రమాదం ఉందన్నారు. పశు వుల కాపరులు, రైతులు, మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. మత్స్య కారులు వేటకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. పిల్లలు, గర్భిణీస్త్రీలు, చిన్నపిల్లల తల్లులు, వయోవృద్ధులు ఈ తుఫానుకు ఇల్లువిడిచి బయటకు రావ ద్దన్నారు. రెవెన్యూ శాఖ అధికారులు, సిబ్బంది, గ్రామసచివాలయంవద్ద అందరికి అందుబాటులో ఉంటారన్నారు. అవసరమైనచోట పునరావాసకేంద్రాలు ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు. కావలి నియోజకవర్గంలోని ప్రతి మండల కేం ద్రంలో సహాయకకేంద్రాలు ఏర్పాటుచేసి ఎవరికి ఏకష్టంరాకుండా ఆదుకో వాలని సచివాలయ ఉద్యోగులను, టిడిపిపార్టీ నేతలను ఎమ్మెల్యే దగుమాటి కోరారు.

## శిరిడీ పుణ్యక్షేత్రంలో శ్రీ సాయి దర్బార్ పల్లకీఉత్సవం



**నెల్లూరు, నవంబరు29 ప్రభాతవార్త–విద్య** నగరంలోని స్దానిక బాలాజీనగర్, పద్మావతి నగర్‌లో వెలసియున్న శ్రీ సాయి దర్బార్(అద్దాల సాయిబాబా) మందరిం నుండి వందలాదిగా భక్తులు సాయినాధుని మాల దారణ గావించి, మండల దీక్షలు చేపట్టి శుక్రవారం శిరిడీ పుణ్యక్షేత్రానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా సాయి నడయాడిన పవిత్ర పాంతంలో సాయి దర్బార్ నుండి తరలి వెల్లిన బాబా భక్తులు పల్లకీ ఉత్సవాన్ని పురవీధుల్లో అంగరంగవైభవంగా నిర్వహించారు. ముందుగా సాయినాధుని పల్లకీని వివిధ పుష్పాలతో నయనానంద కరంగా అలంకరించారు. అనంతరం సాయినాదుని ఉత్సవ విగ్రహం, సాయి నాధుని సచ్చరితా పుస్తకాన్ని ఉంచి పల్లకీ సేవను గావించారు. ఓం సాయిరాం, నిదానాధలో గుర్రం పహారాలతో, వాయిద్యాల నాధాలతో, సాయి భక్తుల భక్త కీర్తనలతో శిరిడీ ఆలయం వరకు పల్లకీ ఉత్సవం జరిగింది. ఈ సందర్భంగా సాయి దర్బార్ కమిటీ సభ్యులు మాట్లాడుతు శిరిడీలో పల్లకీ ఉత్సవం అత్యంత వైభవంగా నిర్వహించటం సంతోషంగా ఉందన్నారు. నేడు భక్తులందరూ సమూహికంగా సాయి నాధుని సమాది ఆలయంలో మాలదారణ ముగించనున్నామని పేర్కొన్నారు. మండల దీక్షలు గావించిన వారికి సాయి ఆశీస్సులు ఎల్లపుడు ఉంటాయని మందిరం చైర్మన్ మధుసాయి పేర్కొన్నారు.

## చీఫ్ సెక్రటరీని సన్మానించిన దినేష్ రెడ్డి



**కోవూరు నవంబర్ 29 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్‌ను శుక్రవారం ఆయన కార్యాలయం లో ఆంధ్రప్రదేశ్ ఎన్విరాన్మెంట్ మేనేజ్మెం ట్ కార్పొరేషన్‌చైర్మన్. పోలంరెడ్డి దినేష్‌రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువా పుష్పగుచ్ఛప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా దినేష్‌రెడ్డి చీఫ్ సెక్రటరీని కార్పొరే షన్ అభివృద్ధికి పలు సలహాలు సూచనలు ఇవ్వమని కోరారు. ఇందుకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి స్పందిస్తూ. తమ వం తుగా అన్ని సహకారాలు అందిస్తామని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు ప్రభుత్వం ఇచ్చిన ఈ మంచి అవకాశాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసు కొని ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని ఆయన దినేష్ రెడ్డికి సూచించారు

## న్యూడ్ వీడియో కాల్ స్కామ్స్ పై చర్యలు తీసుకోవాలి

### – జిల్లా ఎస్పీకి జనసేన నేత గురుకుల కిషోర్ వినతి



**నెల్లూరు క్రైమ్, నవంబర్ 29 ప్రభాతవార్త :** న్యూడ్ వీడియో కాల్స్ ద్వారా జరిగే స్కామ్స్ రోజురోజుకు పెరిగిపోతున్నాయని, వాటి వల్ల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని, ఈ తంహా స్టాములకు పాల్పడే వారిపై చర్యలు తీసు కోవాలని కోరుతూ జనసేన జిల్లా ప్ర ధాన కార్యదర్శి గునుకుల కిషోర్ శుక్ర వారం జిల్లా ఎస్పీ కృష్ణకాంత్‌కి వినతి పత్రంసమర్పించారు. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ కొన్ని హానికరమైన యాప్‌లు ప్లే స్టోర్ నుండి నిషేధించబ డినప్పటికీ, వారు మోసపూరిత లింక్‌లను ప్రజలకు పంపుతూ, వారి అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకుని ట్రాప్ చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అటువంటి మోసపూరిత లింకుల గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఆయా యాప్‌ల పేర్లు, వివరాలను పోలీస్ శాఖ వారు బహిర్గతం చేస్తే, ప్రజ లకు ప్రయోజనకరంగా ఉంటుందని ఆయన సూచించారు. చిన్నారులపై జరుగు తున్న నేరాలు, మాదక ద్రవ్యాల దుర్వినియోగం, రోడ్డు భద్రత, సైబర్ నేరాలపై ప్రజకు అవగాహన కల్పించేందుకు పోలీసులు చేస్తున్న నిరంతర కృషి అభినందనీయమని, అదేవిధంగా, న్యూడ్ వీడియో కాల్ స్కామ్‌ల ప్రమాదాల గురించి కూడా పటిష్టమైన అవగాహన ప్రచారాలను రూపొందించాలని కోరారు. ఈ స్కామ్‌లు గణనీయమైన ఆర్థిక నష్టాలను కలిగించడమే కాకుండా బాధితుల్లో తీవ్ర మానసిక క్షోభకు గురిచేస్తున్నాయని, ఇటీవల, నెల్లూరు వాసులు కొందరు ఈ మోసాలకు బలైపోయారని, ఈ మోసపూరిత కార్యకలాపాలపై కఠినమైన చర్యలు తీసుకోవాలని అభ్యర్థించారు. ఈ విషయంపై స్పందించిన జిల్లా ఎస్పీ ఇప్పటికే ఈ విషయం తమ దృష్టికి వచ్చిందని, బాధితులు ఎవరైనా ఫిర్యాదు ఇస్తే పోలీసులు బాధితులకు అండగా నిలబడతామని , అలాగే ఈ విషయంలో బాధితులు ఎవరైతే ఉన్నారో వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఎస్పీ గారు హామీ ఇచ్చారని పేర్కొన్నారు. ఈ మోసాలకు పాల్పడుతున్న వారిని గుర్తించి పట్టుకునేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని, తెలియని వ్యక్తులతో వ్యక్తిగత సమాచారం పంచుకోరాదని, అనుమానాస్పద వీడియో కాల్‌లు లిఫ్ట్ చేయకూడదని ఎస్పీ సూచించినట్లు తెలిపారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తున్న జిల్లా ఎస్పి కృష్ణకాంత్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన గునుకుల కిషోర్ అలాగే మాదక ద్రవ్యరహిత ఆంధ్ర ప్రదేశ్ నిర్మాణం కోసం ప్రభుత్వం ముందడుగు వేస్తూ న ఎలైట్ యాంటీ నార్కోటిక్ గ్రూప్ ఫర్ లా ఎన్ఫోర్స్మెంట్ (ఈగల్) టీం ని ఏర్పాటు చేస్తూ జీవో విడుదల చేసిన కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఎయిడ్స్ రహిత జిల్లాగా మారుద్దాం




**నెల్లూరు, నవంబర్ 29, ప్రభాతవార్త** నెల్లూరును హెచ్ఐవీ– ఎయిడ్స్ రహిత జిల్లాగా మార్చేద్దామని అడిషనల్ డీఎంహెచ్, జిల్లా ఎయిడ్స్ నివారణ అధికారి డాక్టర్ ఖాదర్ వలి తెలిపారు. డిసెంబర్ 115 జరుపుకునే ప్రపంచ ఎయిడ్స్ నివాఅన దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలో ఎయిడ్స్‌పై అవగాహనక ఆర్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా శుక్రవారం రాత్రి నగరంలోని ఎస్ఎస్‌డీ ప్రస్ కార్యాలయంలో వివిధ స్వచ్ఛంద సంస్థలతో కలిసి రంగోలి, క్యాండిల్ లైట్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఖాదర్ వలి మాట్లాడుతూ ప్రజలు నైతిక విలువలు పాటించాలని కోరారు. పొరపాట్లు చేస్తే జీవితాంతం ఎయిడ్స్ భారిన పడి మందులు వాడాల్సి ఉంటుందన్నారు. అంతే కాక ఆత్మన్యూనతా భావంతో బతకాలన్నారు. ఒక్కరికి హెచ్ఐవీ సోకితే వారి కుటుంబ సభ్యులంతా తీవ్ర మనోవేదకు గురి కావాల్సి ఉంటుందన్నారు. ఎయిడ్స్ నివారణలో స్వచ్ఛంద సంస్థలు మరింత చురుగ్గా పని చేసి ప్రజలను చైతన్యం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పలు సంస్థల సభ్యులు పాల్గొన్నారు.

## తుఫాన్‌ను ఎదుర్కునేందుకు విద్యుత్ శాఖ సిద్ధం



**సంగం నవంబర్ 29 ప్రభాతవార్త** తుపాన్ ఎదుర్కునేందుకు విద్యుత్ శాఖ సిద్ధంగా ఉందని ఏఇ మన్మదరావు తెలిపారు. వర్షాల సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. వర్షాల సమయంలో విద్యుత్ స్తంబాల వద్ద వుండకూడదని వాటిని తాకరాదని ఆయన పేర్కున్నారు. తుఫాన్ సమయంలో విద్యుత్ సమస్యఉంటే తమకు వెంటనే సమాచారం ఇవ్వాలని సూచించారు. వర్షాకాలంలో విద్యుత్‌కి అంతరాయం లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

## కోనలో స్వర్ణ గరుడవాహనంపై నృసింహ స్వామి



**పెంచలకోన(రాపూరు), నవంబరు29ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శుక్రవారం శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహ స్వామి వారికి స్వర్ణ గరుడవాహన సేవ నిర్వహించారు. స్వామి వారి జన్మనక్షత్రమైన స్వాతీ నక్షత్రం సందర్భంగా ఉదయం స్వామి వారి మూలమూర్తికి అభిషేకం, చందనాలంకారం నిర్వహించారు. ఉదయం 9.30కి స్వామి వారి కళ్యాణం నిర్వహించారు. సాయంత్రం స్వామి వారిని స్వర్ణ గరుడవాహనంపై వుంచి వర్షం కారణంగా క్షేత్రోత్సవం బదులుగా స్వర్ణ గరుడవాహనంపై ఆస్థాన సేవ నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి చందనాలంకారం దర్శించుకోని పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు కావలసిన బోజన, వసతి, దర్శనం ఏర్పాట్లను ఆలయ ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి, ఆలయ సీనియర్ సహాయకుడు పాలవల్లి లక్ష్మీ నారాయణ, పులగల నరసింహ తదితరులు పర్యవేక్షించారు. స్వామి వారి పూజా, ఆలంకరణ కార్యక్రమాలను ఆలయ ప్రధానర్చకులు రామయ్య స్వామి, పెంచలయ్య స్వామి, అర్చక స్వాములు శశి స్వామి, మధు స్వామి, వర్దన్ స్వామి, వినోద్ స్వామి, సాయి స్వామి, నాగరాజు స్వామి తదితరులు వేదమంత్రాలతో, శాస్త్రోక్తంగా నిర్వహించారు.

## ముమ్మరంగా టిడిపి సభ్యత్వ నమోదు



**కలువాయి నవంబర్ 29 ప్రభాతవార్త** మండలకేంద్రమైన కలువాయి బస్టాండ్‌లో శుక్రవారం తెలుగుదేశం పార్టీ ఆద్వర్యంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ సభ్యత్వ నమోదుని స్వీకరించడం వల్ల కలిగే ప్రయోజనాలను నాయకులు వివరించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత రాష్ట్ర ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అద్యక్షులు చంద్రబాబునాయుడు అన్ని వర్గాల వారికి సమన్యాయం చేకూరే విధంగా ప్రభుత్వాన్ని కొనసాగిస్తున్నారని పార్టీ మండల అద్యక్షులు గోనుగుంట వెంకటేశ్వర్లునాయుడు తెలిపారు. ఈకార్యక్రమంలో అల్లంపాటి వేణుగోపా ల్‌రెడ్డి, క్లష్టర్ 2 ఇంచార్జి గడ్డం కిషోర్‌రెడ్డి, తెలుగుయువత మండల నాయకులు చల్లా శివారెడ్డి, పార్టీ టౌన్ అద్యక్షులు చిల్లకూరి ప్రసాద్ తదితరులు పాల్గోన్నారు.

## ఎన్నో ఏళ్ల నుంచి సాగులో ఉన్న భూమి వద్ద హెచ్చరిక బోర్డు

### – ఆందోళనలో సర్వరాబాద్ దళిత రైతులు



**ఉదయగిరి, నవంబర్ 29, ప్రభాతవార్త** ఉదయగిరి మండలం నేలటూర్ పంచాయతీ సర్వరాబాద్ గ్రామంలోని దళితులు రైతులు శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ సర్వే నెంబర్ 740లో దాదాపుగా 10 ఎకరాల 74 సెంట్లు గల భూమిని 1977 నుంచి మా అనుభవంలో కలిగిన భూమిని పాడి పంటలు పండించుకుంటూ మా జీవనాధారంగా బతుకుతున్నాం. ఈ భూములను సీజేఎఫ్ఎస్ ల్యాండ్‌గా ప్రభుత్వం గుర్తించి మాకు అన్ని రకాల హక్కు పత్రాలను ఇచ్చి ఉన్నారు. అవి పొందిన అప్పటి నుంచి పొలానికి కంచె వేశాము, కరెంటు కూడా ఏర్పాటు చేసుకున్నాం, బోర్లు వేసి ఆ భూమి పైనే జీవనాధారంగా గడుపుతూ ఆ భూమి అసైన్డ్ భూములుగా మార్చాలని కొన్ని సంవత్సరాలుగా అధికారుల చుట్టూ నాయకుల చుట్టూ తిరుగుతూ పోరాడుతున్నాం. ఆ సహాయం చేయకపోగా ఇటీవల మా భూముల వద్ద తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది ఎటువంటి నోటీసు ఇవ్వకుండా ఎవరిని సంప్రదించకుండా ఇది ప్రభుత్వ భూమి అని హెచ్చరిక బోర్డును నాటడం పట్ల దారుణమని ఇప్పటికైనా పై అధికారులు దీనిపై సమగ్ర విచారణ చేపట్టి మాకు చెందాల్సిన భూమిని మాకు చెందేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## శిధిలావస్థలో ప్రాధమిక ఆరోగ్య కేంద్ర భవనం






**ఇందుకూరుపేట, నవంబర్ 29, ప్రభాతవార్త** శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఇందుకూరుపేట మండలంలోని పర్యాటక కేంద్రం కూడలి మైపాడు గ్రామంలోని ప్రాధమిక ఆరోగ్య కేంద్ర భవనం శిధిలావస్థకు చేరి బీటలు వాడడంతో ఇటు సిబ్బంది అటు చికిత్సకు వస్తున్న రోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాధమిక వైద్య శాలకు 30వేల 927 మంది జనాభా కలిగి ఉన్నారు. ఇద్దరు మెడికల్ ఆఫీసర్లతో పాటు సీహెచ్ఓ, పీహెచ్ఓఎన్, ఎంపీహెచ్ఎస్, మెయిల్ హెల్త్ అసిస్టెంట్లు 13 మంది మహిళా ఆరోగ్య సహాయకులు ఆశా వర్కర్లు మొత్తం మీద 60 మంది ఉద్యోగులు పని చేస్తున్నారు. భవనంపై భాగం పెచ్చులూడి గతంలో పలు ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. విష సర్పాలు, తేల్లు ప్రవేశిస్తున్నాయని సిబ్బంది, రోగులు వాపోయారు. వర్షాకాల సమయంలో ఈ ఆరగ్యో కేంద్రాలలో పని చేసేందుకు సిబ్బంది రోగులు భయబ్రాంతులకు గురవుతున్నారు. ఈ ప్రాధమిక ఆరోగ్య కేంద్రానికి 1 సంవత్సరం నుండి వాచ్‌మెన్ లేకపోవడం గమనార్హం. జిల్లాలో ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలలో నూతన భవనాలు ఏర్పాటు చేసినప్పటికి మైపాడు ఆరోగ్య కేంద్రం దుస్థితిని పట్టించుకోకపోవడాన్ని స్థానిక ప్రజలు విమర్శిస్తున్నారు. ప్రస్తుతం కూటమి పాలనలోనైనా మైపాడు ప్రాధమిక ఆరోగ్య, కేంద్రం బాగుపడగలదన్న ఆశాభా వాన్ని స్థానికులు వ్యక్తం చేస్తున్నారు.



## విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత ఎంతో అవసరం



**దగదర్తి, నవంబర్29 ప్రభాతవార్త** విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత ఎంతో అవసరమని దగదర్తి ప్రాధమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారులు డాక్టర్ అఖిల, డాక్టర్ అలేఖ్యలు తెలియచేశారు. దగదర్తి జిల్లా పరిషత్ ఉన్నతపాఠశానందు శుక్రవారం దగదర్తి ప్రాధమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో వైద్యాధికారులు డాక్టర్ అఖిల, డాక్టర్ అలేఖ్యలు ఆర్‌బియస్‌కె కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించి తగిన సూచనలు, సలహాలు తెలియచేసి విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతగురించి ఐరన్ ట్యాబ్లెట్లు, క్రమంతప్పకుండా తీసుకోవాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆరోగ్యకేంద్రం సూపర్‌వైజర్ విజయమ్మ, ఆరోగ్యసిబ్బంది రవీంద్ర, గుల్జార్, ఆశావర్కర్లు ఆరోగ్యసిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టరుని కలసిన జిల్లా గ్రామ రెవెన్యూ అధికారులు సంఘం నాయకులు



**నెల్లూరు అర్బన్, నవంబర్ 29, ప్రభాతవార్త** జిల్లాలోని గ్రామ రెవెన్యూ అధికారులకు సంబంధించిన వివిధ అంశాలను, సమస్యలను జిల్లా కలెక్టర్‌కి అర్జీ ద్వారా విన్నవించారు. జిల్లాలోని వివిధ మున్సిపల్ పరిధిలో పనిచేస్తున్న విఆర్ఒలకు రెవెన్యూ సంబంధిత పనులు అధికంగా ఉన్నాయి అయినప్పటికి ఖాళీ ఇంటి స్థలంలకు పన్ను వసూలుకు విఆర్ఒలను వినియోగించుకోవాలని మున్సిపల్ కమిషనర్లు డ్యూటీలు వేశారు. నీటి తీరువ వసూలు, నీటి సంఘాల ఎన్నికలుకు ఓటర్ల జాబితాతయారీ, రీసర్వే గ్రామసభలు, రెవెన్యూ సదస్సు లు, చుక్కల భూములు, ఫ్రీ హోల్ అసైన్డ్ మెంట్ తదితర పనులలో తీరిక లేకుండా విఆర్ఒలు పని చేస్తున్నారని కావున ఖాళీ ఇంటి స్థలం లకు పన్ను వసూలు పనులు నుండి వి ఆర్ ఒ లను తప్పించాలని జిల్లా కలెక్టరు వారిని కోరగా వెంటనే వారు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పంట అశోక్ కుమార్ రెడ్డి, కార్యదర్శి దారా రమణయ్య, డివిజన్ అధ్యక్షుడు యం నాగేశ్వరరావు, కార్యదర్శి తిరుమల రాజు, విఆర్ఒ లు జగదీష్, రవి శేఖర్, రాజగోపాలు, విష్ణు, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## హాసినిని హత్య చేసిన నిందితులను వెంటనే శిక్షించాలి





**కొడవలూరు,(విడవలూరు), నవంబర్ 29, ప్రభాతవార్త** మండలం టపతోపు వద్ద రైల్వే అండర్ బ్రిడ్జి క్రింద అతి ఘోరంగా నరికి చంపిన హిజ్రా హాసినని హత్య చేసినవారిని కఠినంగా శిక్షించాలని మయూరి అమ్మ పేర్కొన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద ఇతర ప్రాంతాల హిజ్రాయులు పెద్ద ఎత్తున పాల్గొని తమకు న్యాయం చేయాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా నాయకురాలు హాసిని మమ్మల్ని చెడు మార్గంలోకి వెళ్లనివ్వకుండా తమ కంటూ ఒక జీవనశైలిని ఏర్పాటు చేసింది. ప్రజలను, దుకాణదారులను ఎవరిని కూడా ఇబ్బంది పెట్టకుండా మంచి నడవక దారి చూపిన హాసిని ఇక లేదని రోదించారు. ఏదైనా మనస్పదలు ఉంటే మందలించాలి కానీ మానవతా విలువలను మరిచి అన్యాయంగా కత్తులతో దాడి చేయడం జీర్ణించుకోలేకపోతున్నాం హత్య చేసిన హంతకులను వెంటనే శిక్షించాలని, హిజ్రాలు అందరికీ రక్షణ కల్పించాలని పోలీస్ స్టేషన్లో విన్నత పత్రం అందజేశారు.

## మౌలానా ముష్టక్, షరీఫ్‌లని సన్మానించిన సాబీర్ ఖాన్



**నెల్లూరు, నవంబర్ 29, ప్రభాతవార్త–వైద్యం** విజయవాడ ఉండవల్లిలోని రాష్ట్ర సచివాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీ వ్యవహారాల ముఖ్య సలహాదారులుగా నియమితులైన ఎంఏ షరీఫ్‌ని శుక్రవారం సచివాలయంలో ప్రమాణ స్వీకార కార్యక్రమంలో కార్యక్రమంలో పాల్గొని అదే క్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు మౌలానా ముష్టక్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన వారు ఇరువురిని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి పఠాన్ సాబీర్ ఖాన్ మర్యాదపూర్వకంగా కలిసిశాలువా కప్పి, పుష్ప గుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## క్రైమ్ శాతం తగ్గించేలా చర్యలు



**కోవూరు నవంబర్ 29 ప్రభాతవార్త :** జిల్లాలో ఎక్సైజ్ శాఖకు సంబంధించి క్రైమ్ శాతం తగ్గించేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ పి దయాసాగర్ తెలిపారు కోవూరులోని ఎక్సైజ్ కార్యాలయాన్ని శుక్రవారం అయినా పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం బెల్ట్ షాపులు ఎక్కడ లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు అదేవిధం గా గంజాయి అనేది లేకుండా ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందన్నారు అనధికారంగా గ్రామాల్లో గాని మద్యం షాపుల పక్కన గాని బెల్ట్ షాపు ఏర్పాటు చేస్తే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు గ్రామాల్లో ఎక్కడైనా అనధికారకంగా మద్యం . నిల్వలుఉన్న గంజాయి అమ్ము తున్న వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా ఆయన తెలియ జేశారు ముఖ్యంగా మద్యం షాపుల వేళ లు ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకే అమ్మకాలు సాగించాలన్నారు. అదేవిధంగా ప్రతిషాపు ముందు ఎంఆర్పి ధరల పట్టిక తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. నిర్దేశించిన వేళలు పాటించని షాపులపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ కిషోర్ తదితరులు ఉన్నారు

## కాకర్లపాలెంలో టీడీపీ సభ్యత్వకార్యక్రమం

**వలేటివారిపాలెం నవంబరు 29, ప్రభాతవార్త** మండలంలోని కాకర్లపాలెంలో శుక్రవారం తెదేపా సభ్యత్వ కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు స్దానిక నాయకులు ఎన్. కొండలరావు, ఎన్. అంకయ్య, బోడా రమణయ్య తదితరులు పలువురికి సభ్యత్వాన్ని అందచేశారు. ఈ సందర్భంగా కొండలరావు మాట్లాడుతూ తెదేపా సభ్యత్వం వలన అనేక ప్రయోజనాలు ఉన్నా యన్నారు. ప్రధానంగా తెదేపా కుటుంబ సభ్యులకు రూ. 5లక్షల భీమా సౌకర్యం ఉందన్నారు. దీనివలన ఎంతో ప్రయోజనం ఉందన్నారు. దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు రనల్లబోతుల అంకయ్య, ఓబులు ఉన్నారు.